18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం శ్రీ సత్యసాయి
గురువారం | 20 ఫిబ్రవరి 2025 | పేజీలు 17

### మోడల్ స్కూల్లో అపరిశుభ్రత పై

# ఎమ్మెల్యే ఆగ్రహం

కనగానపల్లి మోడల్ స్కూల్లో 31మంది పిల్లలకు అస్వస్థత

## వెంటనే మోడల్ స్కూల్‌కి వెళ్లిన ఎమ్మెల్యే పరిటాల సునీత

**అక్కడి పరిస్థితులు చూసి అధికారులపై ఆగ్రహం**

**బాలికల బాత్ రూమ్స్‌కి డోర్స్ లేకపోతే ఏం చేస్తున్నారు**

**రెండు రోజుల్లో పరిస్థితి మొత్తం మారాలని ఆదేశం**

**రామగిరి మేజర్ న్యూస్ :** కనగానపల్లి మోడల్ స్కూల్లో విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటన మీద ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్రంగా స్పందించారు. మంగళ



వారం రోజు కొందరు పిల్లలు ప్రాక్టి కల్స్ కోసం ధర్మవరం వెళ్లారు. అక్కడ ఎగ్ రైస్, గోబీ రైస్ తిన డమే కాకుండా కొందరు పిల్లలకు పార్సిల్ తీసుకొచ్చారు. ఆ తర్వాత రాత్రికి 8మంది విద్యా ర్థులు అస్వస్థతకు గురయ్యారు. వాంతులు రావడంతో ఆసు పత్రికి తరలించి చికిత్సలు అందించారు. ఆ తర్వాత ఉదయం మరికొందరు విద్యార్థులకు

03

**దాసోహం.. దాసోహం.. దాసోహం.. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలకు పరోక్ష ఊడిగం చేస్తున్న బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ రీజినల్ ఇన్స్పెక్షన్ కార్యాలయ అధికారులను ఇంతకుమించి ఏమనాలి.**

# దాసోహం.. దాసోహం దాసోహం..

**తల్లిదండ్రుల గర్భశోకం పట్టని అధికార యంత్రాంగం...**

**ముగ్గురు విద్యార్థులు మృతి చెందినా నోటీసులు ఇవ్వని దౌర్భాగ్యం...**

- చిత్తశుద్ధి ఎక్కడ ఆర్ ఐ ఓ సారు...
- దాటివేత సమాధానాలు... కప్పిపుచ్చుకొనే జవాబులు..
- భద్రతా చర్యల విషయంలో మీనమేషాలు...
- పది నెలల కాలంలో ఒక్క చర్య తీసుకోలేని దైన్యం
- అనంత ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలో విద్యార్థుల ప్రాణాలు గాల్లో దీపాలు...



**నోటీసు వెంటనే ఇస్తామన్న మాట ఇప్పటికైనా నిలబెట్టుకుంటారా...**

బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ రీజనల్ ఇన్స్పెక్షన్ అధికారికి నేటి దినపత్రిక సూర్య సవాల్...

04

ఎవరు మృతి చెందితేనేమి.. ఎన్ని ప్రాణాలు పోతేనేమి... ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవడం కాదు కదా కనీసం నోటీసులు కూడా ఇవ్వలేదంటే వారి చిత్తశుద్ధిలేమి స్పష్టమవు తుంది. ఇదే విషయాన్ని బుధవారం నేటి దినపత్రిక సూర్య ప్రతినిధి ఆర్ఐఓ అధికారిని ప్రత్యక్షంగా ప్రశ్నించ గా.. దాటివేత సమాధానాలు.. కప్పిపుచ్చుకునే జవాబులతోనే ఆయన సరిపెట్టారు. భవనాల భద్రత విషయంలో కూడా మీనమేషాలు లెక్కిస్తున్నారా అని ప్రశ్నించగా తప్పించుకునే ప్రయత్నం చేశారు.



కేవలం నారాయణ విద్యాసంస్థలో పనులు జరుగుతున్నాయని చెప్పారే కానీ.. మిగిలిన కళాశాలల్లో భద్రత ప్రమాణాల విషయం ఏమిటని ప్రశ్నించగా...

కళాశాలల యాజమాన్యాలకు సర్క్యులర్ ఇచ్చామని చెప్పారే కానీ ఆ సర్క్యులర్ ఎక్కడ అని అడిగితే మాత్రం నీళ్లు నమిలారు.

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి**

### కరువు రైతు కంట కన్నీరు తెప్పించిన

# 'బ్యాడిగ మిర్చి'



- దెబ్బతీసిన అకాల వర్షాలు
- పెట్టిన పెట్టుబడులు రాని పరిస్థితి
- అప్పుల్లో కూరుకుపోయిన రైతన్నలు

**ఖరీఫ్ కాలానికి బ్యాడిగ మిర్చి మండల వ్యాప్తంగా దాదాపు 1450 ఎకరాలలో సాగు చేయడం జరిగింది. ఆ పంటే ఇప్పుడు కరవు రైతు కంట కన్నీరు తెప్పిస్తుంది మండల వ్యాప్తంగా రైతులు లక్షల్లో అప్పులు చేసి పంట సాగు చేస్తే అకాల వర్షాలతో నల్లి మచ్చ తెగులు సోకడంతో పంట పూర్తిగా దెబ్బతిన్నది.**

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** దీంతో రైతుల అప్పుల ఊబిలో కూరకపోయారు మండలంలో దాదాపు 1450 ఎకరాల్లో బ్యాడిగ మిర్చిపంట సాగు చేయడం జరిగిందని ఎకరం పంట సాగుకు దాదాపు ఒకటిన్నర లక్ష నుండి రెండు లక్షల వరకు పెట్టుబడి పెట్టడం జరిగిందని, ఇప్పుడు రైతులకు ఎకరాకి దిగుబడి 6 నుంచి 8 క్వింటాల్ లోపు దిగుబడి వచ్చిందని ప్రస్తుతం బ్యాడిగ మిర్చి మార్కెట్లో 6000 నుంచి 14000 లోపు ధర పలుకుతుందని రైతులకు పెట్టిన పెట్టబడులు రాక చేసినఆప్పులు తీరక ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితులలో రైతులు ఉన్నారని గతంలో బ్యాడిగ క్వింటాల్ 40 నుంచి 50 వేల రూపాయలు ఉండేదని ఈ సంవత్సరమైనా అదే ధరలు ఉంటాయని ఉద్దేశంతో పంట సాగు చేస్తే అకాల వర్షాలు నల్లిపురుగుపడి మచ్చ రావడంతో ఎక్కువ కాయలు చెడిపోవడంతో ధరలు తక్కువగా పోతున్నాయని, మేలు రకం మిర్చి కి కూడా ధరలు లేవని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు.



కోనంపల్లి గ్రామంలో 5 ఎకరాల బ్యాడిగ మిర్చిపంట సాగు చేశానని దాదాపు 5 లక్షల నుంచి 6 లక్షల వరకు పెట్టుబడి పెట్టడం జరిగిందని, పంట దిగుబడి 40 కింటల్లోపు వచ్చిందని పెట్టిన పెట్టుబడులు రావడం లేదని రైతు వాపోయారు.

హనుమంతు, రైతు, కోనంపల్లి గ్రామం



5 ఎకరాల బ్యాడిగ మిర్చి పంట సాగు చేయడం జరిగిందని పెట్టుబడి దాదాపు 7.50 లక్షలు పెట్టుబడి పెట్టానని అకాల వర్షాలు నల్లి రోగం కారణంగా ఆరు నుంచి ఏడు క్వింటాలు పంట దిగుబడి వచ్చిందని, పండిన పంటకు రేటు లేదని పెట్టిన పెట్టుబడులు రాని పరిస్థితి ఏర్పడిందని ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. **గోవింద రెడ్డి. రైతు, దుద్దేకుంట గ్రామం**




### తూతూ మంత్రంగా

# విచారణ

**రాయదుర్గం ఏఏఓపై విచారణ అంతంత మాత్రమే**

**తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్న పట్టించుకోని అధికార యంత్రాంగం**



**అనంతపురం మేజర్ న్యూస్ :** జిల్లాలోని రాయదుర్గం ఈ ఆర్ ఓ సెక్షన్ ఏఏఓ గా విధులు నిర్వహిస్తున్న అలివేలు అరుణి మ వ్యవహారంపై బుధవారం విద్యుత్ శాఖ ఎస్ఏఓ రవికుమార్ తూతూ మంత్రంగా విచారణ చేపట్టారు. కనీసం ఉద్యోగులతో ఎలాంటి విచారణ జరపకుండా

మిగతా 3లో

# వైద్యాధికారులతో సమీక్ష



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : రాష్ట్ర వైద్య మరియు ఆరోగ్య శాక స్టేట్ అడిషనల్ డైరెక్టర్ డా అనిల్ కుమార్ అనంతపురం పర్యాటనలో భాగంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాక కార్యాలయంలో డియంహెచ్ఓ డా. ఈబి.దేవితో పాటు కలిసి హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ప్రకారం తల్లి బిడ్డల వైద్య సేవలు మరియు హర్హత గల గర్భిణి ల నమోదు విషయం లో తక్కువ గ నమోదు చేసిన వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులతో పాటు జిల్లాలో మిగిలిన అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించడం. ఈసందర్భంగా ఆడిషన్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ జిల్లా లోని వైద్య సిబ్బంది వైద్య శాక ద్వారా తల్లిబిడ్డలకు అందించే అన్ని రకాల వైద్య సేవలు తప్పని సరిగా అందించాలని ఆదేశించారు. ఈ కారక్రమంలో ప్రోగ్రాం అధికారులు డా.యుగంధర్, డా.అనుపమ, డా.రవిశంకర్, యస్ ఓ మహ్మద్ రఫీ, కిషోర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మారెమ్మ దేవి జాతరలో పాల్గొన్న మెట్టు విశ్వనాథ్ రెడ్డి



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని మాడెనహళ్లి గ్రామం నందు మారెమ్మ దేవి జాతరకు ముఖ్య అతిథులుగా రాయదుర్గం నియోజకవర్గం వై ఎస్ఆర్సిపి సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి తనయుడు నియోజకవర్గం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, మెట్టు విశ్వనాథ్ రెడ్డి పాల్గొన్నారు. మారెమ్మ దేవస్థానం లో మంగళ హారతి కార్యక్రమం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ రవీంద్రనాథ్ రెడ్డి, బీసీ సెల్ తాలూక అధ్యక్షులు తొండ వెంకటేశులు, వైసీపీ నాయకులు రామ్ తుల్లా, సందీప్ గౌడ్, సింగాడి మంజునాథ్, చింతపండు, ఆంజనేయుల్ను, బొమ్మన్న, స్థానిక ప్రజలు, మండల ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ విభాగం అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు,వైసీపీ కుటుంబ సభ్యులు,ఇతర ముఖ్య నాయకులు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



పామిడి,మేజర్ న్యూస్ : ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి వేడుకలు ఘనంగా చేపట్టారు. భవసర క్షత్రియ సమాజ్, ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో పలు సభ్యులు పాల్గొన్నారు. పుర వీధుల్లో కాషాయ జండాలు వెల్లువేత్తడం కార్యక్రమం ప్రత్యేకత. శివాజి మహారాజ్ చిత్రపటం బంగారు రతంలో ఉంచి ర్యాలీ డబ్బీదార్ ఫిర్కా పాండురంగ స్వామి దేవాలయం నుండీ ప్రారంభమై పురవీదులలో పర్యటించి శివాజీ మహారాజ్ విగ్రహం దగ్గరకు చేరుకుంది. శివాజీ విగ్రహానికి క్షిరాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గోమాతల రక్షణ, హిందూ మహిళల రక్షణ కై శివాజీ విశేష కృషి చేసారని వక్తలు కొనియా డారు.అనంతరం చిన్న విటోభ ఆలయంలో అన్నదానం చేశారు.భవసర క్షత్రియ సమాజ్ నాయకులు జె. శ్రీనివాసరావు, నాగభూషణరావు, జోజోడే కుమార్, ముకుంద రావు, దత్తు, మురళి. టీ జగదీష్. దీపక్ రావు. అశోక్ కుమార్. ఉత్తరకర్ మంజు రావు.రామన్, రవీంద్ర నాథ్, విట్టల్ రావు,హిందూ బంధువులు వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాసులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు పాల్గొన్నారు.

## బూదిగుమ్మ శ్రీ హనుమంతరాయ స్వామి హుండీ లెక్కింపు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రామ సాగరం గ్రామ సమీపంలో ఉన్న బూదిగుమ్మ లో వెలసిన శ్రీ హనుమంత రాయ స్వామి దేవస్థానము నందు బుధవారం హుండీ లెక్కింపు నిర్వహించగా 1,36,850-00 (ఒక లక్ష 36వేల 850 రూపాయలు ) శ్రీ వెంకటరమణ స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు నిర్వహించగా రూ.18,605లు (18వేల ఆరువందల ఐదు రూపాయలు) ఆదాయము వచ్చింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సూపరు వైజాగ్ ఆఫీసర్ బి.ఆర్. వెంకటేష్, కార్యనిర్వాహణాధికారి అక్కిరెడ్డి, ఆలయ చైర్మన్లు, ఏర్రిస్వామి, శివ శంకరయ్య ఆలయ అర్చకులు జ్ఞానేశ్వర్, వాసుదేవ శర్మ, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు నిలయం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి

### యథేచ్ఛగా మద్యం సేవిస్తున్న వైనం

### తెల్లవారితే ఆయా విభాగాలలో మద్యం సీసాల కలకలం

### చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు - సెక్యూరిటీ ఉన్నా యథేచ్ఛగా వ్యవహారం





అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. మంగళవారం ఉదయం ఆయా విభాగాలలో మద్యం బాటిల్లు తీవ్ర కళకలం రేపాయి. గతంలో నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న సైకియాట్రిక్ విభాగం వద్ద మద్యం బాటిల్లు కలకలం రేగిన సంఘటన మరువక ముందే మంగళవారం మరోసారి గైనిక్ విభాగంతో పాటు మరో విభాగంలో మద్యం బాటిళ దర్శనమిచ్చాయి. ఆసుపత్రి పర్యవేక్షణ గాలికి వదిలేసిన అధికార యంత్రాంగం నిర్లక్ష్యం కారణంగా ఇలాంటి వ్యవహారాలు రోజురోజు శృతిమించి పోతున్నాయని తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అసాంఘిక కార్యకలాపాలకు పూర్తిగా నిలయంగా మారిపోయింది.

### చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు

ఆసుపత్రి అంటే దేవాలయంగా భావించే పరిస్థితి నుంచి మద్యం కేంద్రానికి నిలయంగా మార్చేసిన వైనం ప్రస్తుత ఉన్నతాధికారుల తీరుతో తీవ్ర కలకలంగా మారింది. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లా కేంద్రంలోని ఉన్నత ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మద్యం బాటిల్లు నిత్యం దర్శనమిస్తున్న నేపథ్యంలో ఈ వ్యవహారంపై తీవ్ర దుమారం రేపింది. ఉన్నతాధికారులు రోజువారీగా పర్యవేక్షణ చేస్తున్న కనీసం ఎలాంటి చర్యలు లేకపోవడంతో ఇలాంటి వ్యవహారాలు రోజురోజుకు శృతి మించిపోతున్నాయి. ఆసుపత్రి అంటేనే భయపడే దౌర్భాగ్యమైన పరిస్థితికి గత కొద్దికాల నుంచి ఈ వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రతి విభాగంలోనూ ఇలాంటి వ్యవహారం కొనసాగుతున్న కనీసం వాటిపై అధికార యంత్రాంగం చర్యలు తీసుకోకపోవడంతో పరిస్థితి పూర్తిగా దిగజారి పోయింది అని విమర్శిస్తున్నారు.

### తెల్లవారితే మద్యం సీసాల కలకలం

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిత్యం మద్యం బాటిల్ల కలకలం రేపుతున్న అధికారులలో మాత్రం ఎలాంటి చలనం కనిపించడం లేదు. తెల్లవారితే చాలు ఆయా విభాగాలలో పూర్తిగా మద్యం సీసాలు కలకలం రేపుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని కొందరు అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మార్చేశారు. వీటి వెనుక ఆసుపత్రిలో విధులు నిర్వహించే యంత్రాంగం సిబ్బంది ప్రధాన కారకులని పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వాటిపై కనీస చర్యలు తీసుకోకపోవడంతో వ్యవహారం రోజు రోజుకు మితిమీరి పోతోంది. ఆయా విభాగాలకు సంబంధించి చీకటి సమయాలలో చీకటి వ్యవహారం పెద్ద ఎత్తున కొనసాగుతోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికార యంత్రాంగానికి సంబంధించిన ఉన్నతాధికారులు కొందరి వెనుక ఉండి ఈ వ్యవహారంపై ముందుండి నడుపుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వాటిపై కనీసం చర్యలు కూడా తీసుకోకపోవడంతో పరిస్థితి మరింత దిగజారిపోయిందని విమర్శిస్తున్నారు.

ఇటీవల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఓ ఎం ఎన్ ఓ మైనర్ విద్యార్థినిపై అఘాయిత్యానికి పాల్పడిన నేపథ్యంలో ఈ అంశానికి సంబంధించి చర్యలు తీసుకోకుండా కేవలం అతనిని సస్పెండ్ చేసి చేతులు దులుపుకున్నారని విమర్శిస్తున్నారు. మైనర్ బాలికపై జరిగిన అఘాయిత్యానికి సంబంధించి ఫిర్యాదు చేయకుండా మొత్తం వ్యవహారాన్ని నీరుగార్చడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉన్నతాధికారుల కుట్రలలో భాగంగానే ఈ వ్యవహారం కొనసాగిందంటూ విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో జరుగుతున్న రోజువారి తతంగాలతో విసుగెత్తిపోతున్న ప్రజలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అంటేనే అసాంఘిక కార్యకలాపాలకు నిలయం అనే దౌర్భాగ్య పరిస్థితికి తీసుకువచ్చిన ఉన్నతాధికారుల వ్యవహారంతో ప్రజలు తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు.

### సెక్యూరిటీ పూర్తి నిర్లక్ష్యం

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ప్రతినెల సెక్యూరిటీ సిబ్బంది కోసం దాదాపుగా 25 లక్షల వరకు జీతాల పేరుతో చెల్లిస్తున్నారు. కానీ వారి వల్ల ఎలాంటి ఉపయోగం లేదని తీవ్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. వారు ఉన్నతాదికారులకు చాకిరీ చేసుకుంటూ జీవితాన్ని గడిపేస్తున్నారు తప్ప ఆసుపత్రి వ్యవహారంలో కనీసం సెక్యూరిటీ విభాగం పూర్తిగా విఫలమైందని విమర్శిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిత్యం చోరీలు దొంగతనాలు జరిగిన నేపథ్యాలు కోకలలో ఉన్నాయి. వాటిపై నిఘా ఉంచి కనీసం వాటిని కట్టడి చేసే సెక్యూరిటీ సిబ్బంది కరువయ్యారని విమర్శిస్తున్నారు. ప్రతినెల 25 లక్షల మేర వారికి జీతాల రూపంలో అందిస్తున్నారని దీనితో ప్రభుత్వ ఖజానాను ఆసుపత్రికి సంబంధించిన డబ్బులను వారికి అందించి ఆసుపత్రిని మద్యానికి కేంద్రంగా మారుస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## విశిష్ట గుర్తింపు సంఖ్య ఉంటేనే వ్యవసాయ పథకాలకు అర్హత

### విడపనకల్లు, కరక ముక్కల గ్రామాల్లో పొలం పిలుస్తోంది



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా సొంత భూమి కలిగిన ప్రతి రైతు రాష్ట్ర ప్రభుత్వం అందించే రైతు విశిష్ట సంఖ్య కోసం తమ పరిధిలోని రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించాలని, రైతు విశిష్ట సంఖ్య కార్డు కలిగి ఉంటేనే వ్యవసాయ పథకాలు, రాయితీలకు అర్హత కలిగి ఉంటారని ఏడీఏ పద్మజ, విడపనకల్ మండల వ్యవసాయ అధికారి హెచ్. పెన్నయ్య తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని విడపనకల్ మండల కేంద్రం తో పాటు కరకముక్కల గ్రామాల్లో ఏవో హెచ్. పెన్నయ్య ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏడిఏ పద్మజ హాజరయ్యారు. ఏవో హెచ్. పెన్నయ్య రైతు విశిష్ట సంఖ్య ప్రాముఖ్యత పట్ల రైతులకు అవగాహన కల్పించారు. తమ పరిధిలోని రైతు సేవా కేంద్రంలో ప్రభుత్వం అందించే రైతు విశిష్ట సంఖ్య నమోదు చేసుకునేందుకు వ్యవసాయ సిబ్బంది అందుబాటులో ఉన్నారని సూచించారు. సొంత భూమి ఉన్న ప్రతి రైతు తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కు అనుసంధానమైన ఫోన్ నెంబర్ తీసుకొని వెళ్లాలని తెలిపారు. విశిష్ట గుర్తింపు సంఖ్య పొందేందుకు 2025 ఫిబ్రవరి 28వ తేదీ వరకు మాత్రమే అవకాశం ఉంటుందని చెప్పారు. పంటల బీమా, పీఎం కిసాన్ యోజన, పంట నష్టపరిహారం, అన్నదాత సుఖీభవ, వ్యవసాయ యంత్ర పరికరాలు, విత్తనాలు పై రాయితీ పొందేందుకు రైతు విశిష్ట సంఖ్య ప్రామాణికంగా తీసుకున్నట్లు వివరించారు. రైతు తమ పూర్తి వివరాలను రైతు సేవా కేంద్రం సిబ్బందికి అందిస్తే వారు విశిష్ట గుర్తింపు సంఖ్య అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రాఘవేంద్ర, ఎంపీ ఈవో సురేఖ, రైతులు పాల్గొన్నారు.

## బాలికలు సమగ్ర స్వీయ రక్షణ శిక్షణ నైపుణ్యం కలిగి ఉండాలి : సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న



కనేకల్లు, మేజర్ న్యూస్ : బాలికలు సమగ్ర స్వీయ రక్షణ నైపుణ్యము కలిగి ఉన్నప్పుడే అన్ని విధాలుగా బాలికలు ముందుకు వెళ్తారని సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న బాలికలకు సూచించారు. కణేకల్ మండలంలోని ఎర్రగుంట జడ్.పి.హెచ్.ఎస్, పూలచెర్ల, ఏపీ మోడల్ స్కూల్, కణేకల్ బాలికల ఉన్నత పాఠశాల లో బుధవారం ఈ కార్యక్రమాన్ని లక్ష్మీప్రసన్న మరియు చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా సమన్వయకర్తలు ఆధ్వర్యంలో మరియు సూపర్వైజర్లు ఆర్డిటి కళాబృందం రాజు కళాబృందం మురళీకృష్ణ కరాటే వారి సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో 100 బాలికల పాఠశాలు మరియు కళాశాలలో 50వేలు బాలికలకు సమగ్ర స్వీయ రక్షణ నైపుణ్యాలను అందించే శిక్షణా శిబిరం అన్నారు.

చుట్టూ ఉన్న పరిసరాల పట్ల అవగాహన ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, మానసిక అప్రమత్తత, చట్టపరమైన అవగాహన, మానసిక శక్తివంతం చేయడం స్వీయ విశ్వాసాన్ని పెంపొందించడం కీలక పరిస్థితుల్లో నిర్ణయాలు తీసుకోవడం ఒత్తిడి నిర్వహణ పద్ధతులు పోరాటం, పారిపోవడం లేదా స్థబ్దత (ఫైట్, ఫ్లైట్, ఫ్రీజ్) ప్రతి స్పందనలను అర్థం చేసుకోవడం మానసిక సహనాన్ని పెంచడం ప్రాథమిక స్వీయ రక్షణ నైపుణ్యాలు: ప్రాథమిక స్థానం మరియు శరీరాన్ని నిలిపే పద్ధతులు. ప్రాథమిక తప్పించుకునే పద్ధతులు. గొంతు శబ్దాన్ని ఆయుధంగా ఉపయోగించడం ధైర్యంగా మాట్లాడడం నేర్చుకోవడం గ్రూప్ యాక్టివిటీస్, టీమ్ బిల్డింగ్ కార్యక్రమాలు, ఈ శిక్షణ శిబిరం ద్వారా సాధించదలచిన లక్ష్యాలు పాల్గొనే వారిలో ఆత్మవిశ్వాసం మరియు ధైర్యాన్ని పెంచడం. వ్యక్తిగత పరిమితుల పట్ల అవగాహన పెంపొందించడం.

భద్రతా సమస్యలపై మాట్లాడే సామర్థ్యాన్ని మెరుగుపరచడం తదితర అంశాల గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో బాలికలు సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

# తూతూ మంత్రంగా విచారణ

▸▸ మొదటి పేజీ తరువాయి

కేవలం తూతూ మంత్రంగా విచారణ చేయడంతో ఇలాంటి వ్యవహారాలు బయటికి వస్తాయా అంటూ తీవ్రమైన విమర్శలు వెళ్ళు వెతుతున్నాయి. ఆమె ఎస్ఏఓ వస్తున్నారన్న పూర్తి సమాచారాన్ని తెలుసుకొని సంబంధిత కిందిస్థాయి ఉద్యోగులను తీవ్ర ఒత్తిడికి గురిచేసిందని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మీరు నా గురించి నాకు మద్దతుగా చెప్పకపోతే మీ అంతు చూస్తానని మీ మొత్తం వ్యవహారం నా చేతుల్లోనే ఉంటుందని వారిని భయభ్రాంతులకు గురిచేసిందని తీవ్రమైన ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇందులో భాగంగానే గతంలో ఆమె అనంతపురం ఈఆర్వో వెస్ట్ సెక్షన్ లో ఏ ఏ ఓ గా పనిచేస్తున్న సమయంలో ఆమె వ్యవహరించిన తీరు తీవ్ర విమర్శలకు గురైంది. అదే తీరును ఆమె కొనసాగిస్తూ అప్పుడు ఉన్న ఎస్ఐఓ ఎంక్వయిరీ వేశారు చాలామంది పేపర్లో రాసిచ్చారు ఆ పేపర్లు బయటికి తీస్తే నిజాలు బయటకు వస్తాయి. రాయదుర్గం ఈఆర్ఓ సెక్షన్లో కూడా వ్యవహరించిందని దీంతో అక్కడి ఉద్యోగులు తీవ్రమైన ఆందోళన చెందుతూ ఉన్నతాధికారులకు నివేదికలు అందించిన వారు మామూళ్ల మత్తులో ఉంటూ వాటిపై ఎలాంటి విచారణ చేయకుండా కేవలం నామమాత్రపు వ్యవహారం నడుపుతుండడంతో ఆమె ఇష్టానుసారంగా వ్యవహరిస్తోందని తీవ్రమైన విమర్శలు వస్తున్నాయి. ఆమె కనీసం విధులకు కూడా హాజరు కాకుండా నగరంలో చీరల వ్యాపారం చేసుకుంటూ అప్పుడప్పుడు రాయదుర్గం సెక్షన్ కు వెళుతోందని విమర్శిస్తున్నారు. ఇవేమీ కనిపించని ఉన్నతాధికారులు కేవలం నామమాత్రపు విచారణ జరిపి చేతులు దులుపుకున్నారంటూ ఉద్యోగులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగులను వెట్టి చాకిరి చేసే కార్మికులుగా ఆమె చిత్రీకరించి వారితో తీవ్ర ఇబ్బందులను గురిపెడుతోందంటూ అనేక ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆమె వ్యవహార శైలి కూడా పూర్తిగా ఉద్యోగులకు వ్యతిరేకంగా వ్యవహరించడం వారిని సూటిబోటి మాటలతో విమర్శించడం ఆమె ప్రధాన కారణం అంటూ తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. ఇవేమీ కనిపించని ఉన్నతాధికారులు కేవలం నామమాత్రంగా వ్యవహరిస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ఆమె తీరుపై తగిన చర్యలు తీసుకోవాలని ఉద్యోగులు ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి.

# మోడల్ స్కూల్లో అపరిశుభ్రతపై ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం

▸▸ మొదటి పేజీ తరువాయి

ఇలాంటి పరిస్థితే ఎదురైంది. మరికొందరు కడుపునొప్పితో అల్లాడిపోయారు. వీరందర్నీ స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్సలు అందించారు. నలుగురు విద్యార్థినులను మాత్రం అనంతపురం తరలించారు. విషయం తెలుసుకున్న పరిటాల సునీత ఆసుపత్రికి వెళ్లి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. వైద్యులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. ఆతర్వాత వెంటనే మోడల్ స్కూల్ కి వెళ్లారు. అక్కడ విద్యార్థులతో మాట్లాడారు. ఎమ్మెల్యే వెంట ఎంపీడీఓ, సర్పంచ్, ఎంఈఓలు, ప్రిన్సిపల్ రవి కిరణ్ ఇతర సిబ్బంది వచ్చారు. మరోవైపు వైద్యులు కూడా వచ్చి అక్కడ ఆహారాన్ని పరిశీలించారు. అది బాగా ఉందని నిర్ధారించారు. అయితే బాలికలు ఉంటున్న వసతి గృహాన్ని, అక్కడ బాత్‌రూమ్స్‌ని పరిశీలించారు. అక్కడ దుర్వాసన రావడం, బాలికల బాత్‌రూమ్స్ లో కొన్నింటికి తలుపులు లేకపోవడాన్ని గమనించారు. దీనిపై ఎమ్మెల్యే సునీత తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలికల బాత్ రూమ్స్ ఇలాగ ఉంటే ఏం చేస్తున్నారని వార్డెన్ పై మండిపడ్డారు. ఇది తమ దృష్టికి తీసుకురావాలి కదా అంటూ నిలదీశారు. తాగునీరు కూడా సరిగా లేకపోవడంపై ప్రశ్నించారు. వసతి గృహంలో పరిస్థితులు ఇలానే ఉంటాయా అంటూ నిలదీశారు. వెంటనే అక్కడున్న పరిస్థితి మొత్తం మారిపోవాలని.. సర్పంచి, ఎంపీడీఓలను ఆదేశించారు. వసతిగృహాల్లో పరిస్థితుల గురించి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని.. అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా బాలికలు ఉంటున్న వసతి గృహాల్లో ఎలాంటి సమస్యలు ఉండకూదన్నారు. మరోసారి ఎక్కడైనా నిర్లక్ష్యం కనిపిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని ఎమ్మెల్యే సునీత హెచ్చరించారు. అసలు పిల్లలు అస్వస్థతకు గురి కావాడానికి కారణాలేంటన్నది వెంటనే గుర్తించాలని ఆదేశించారు. రెండు రోజుల్లో ఇక్కడ పరిస్థితుల్లో మార్పు రావాలన్నారు.

# కనుల పండువగా పెద్ద కదిరప్ప స్వామి రథోత్సవం

## సామూహిక ఉచిత వివాహల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** మండలంలోని వెంకటాంపల్లి కనుసన్నల్లో వేలసిన పెద్దకదిరప్ప రథోత్సవాన్ని బుధవారం గ్రామస్థులు వేలాదిమంది భక్తుల నడుమ కనుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి దర్శనార్థం బారీగా తరలివచ్చిన భక్తజనంతో వెంకటాంపల్లి కొండ కిటకిటలాడాంది. చూట్టు గ్రామాల అలయ కమిటీ సభ్యలు అద్వర్యంలో బుధవారం తెల్లవారుజామున స్వామి కళ్యాణోత్సవం నిర్వహించారు. అనంతరం ఉదయం 10గంటలకు అలయ ప్రాంగణంలో పెరవలి పారా విశ్వనాథ్ సిలెండర్ లో చేపట్టిన సుమారు 44 జంటలకు ఉచితంగా సామూహిక వివాహేలకు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అయన తమ్ముళ్లు గుమ్మనూరు శ్రీనివాసులు, గుమ్మనూరు నారాయణ స్వామి పోల్గొని వివాహలు జరిపించారు. సాయంత్రం 5.30 గంటలకు ప్రత్యేకంగా అలంకరించిన రథోత్సవం లో శ్రీ లక్ష్మి నరశింహస్వామి వార్ల ఉత్సవమూర్తులను కొలువుదీర్చి



రథాంగహెూమం, బలిహరణ పూజలు నిర్వహించారు. అనంతరం వేలాది మంది భక్తులు గోవిందా నామశ్మరణం తో స్వామి వారి రథోత్సవం ప్రారంబించారు. అంతేకాకుండా భక్తులకు అన్నదాన కార్యాక్రమం చేపట్టారు. **ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే :** మండలంలోని వెంకటాంపల్లి గ్రామ శివారులో వెలసిన పెద్దకదిరప్ప తిరుణాల సందర్భంగా గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తమ్ముళ్లు గుమ్మనూరు శ్రీనివాసులు, గుమ్మనూరు నారాయణ స్వామి, డాక్టర్ సెల్ జిల్లా నాయకురాలు హిమబిందు విచ్చేశారు. విచ్చేసిన వారికి అలయ కమిటీ సభ్యలు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అలయం అర్చకులు కార్తీక వేదా మంత్రులు తో మహ మంగళ హారతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అలయ అవరణలో చేపట్టిన సామూహిక ఉచిత వివాహల్లో ఎమ్మెల్యే పాల్గొని అక్షింతలు వేసి నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భక్తులు పాల్గొన్నారు.

# నూతన రథం తయారీకి విరాళాలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని పెన్నహెూబిలం శ్రీ లక్ష్మీనరసిం హస్వామి ఆలయ నూతన బ్రహ్మరథం తయా రీకి తాజాగా పలువురు భక్తులు విరాళాలు సమర్పించినట్లు దేవాలయ కార్యనిర్వహణాధికారి సాకే రమేష్ బాబు తెలిపారు. బుధవారం విరాళాలు అందించిన పలువురి దాతల వివరాలను వెల్లడించారు. అనంతపురం పట్టణానికి చెందిన ఉరవకొండ జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. రాజేశ్వరి భర్త పి నాగభూషణం రూ. 10,101 వేల విరాళం అందించి స్వామి పట్ల దాతలు తమ భక్తిని చాటుకున్నట్లు తెలిపారు. కర్ణాటక రాష్ట్రం బెంగళూరు వాస్తవ్యులు పత్తిపాటి వరలక్ష్మి రథం తయారీకి రూ. 10,000 వేల విరాళాన్ని అందిం చినట్లు తెలిపారు. ఉరవకొండ కాపురస్తులు మీనుగా డంగూరు సుంకన్న రూ. 5,011లు విరాళం అందించినట్లు తెలిపారు. దేవాలయ కార్యనిర్వాణా ధికారి సాకే రమేష్ బాబు మాట్లాడుతూ నూతన బ్రహ్మరథం తయారీ పనులను త్వరలోనే ప్రారంభించేందుకు సత్వర చర్యలు చేపడుతున్నట్లు గుర్తు చేశారు. భక్తులు నరసింహ స్వామి వారి నూతన రథం తయారీకి తమ వంతు విరాళాలు సమర్పించి నరసింహ స్వామి ఆశీర్వచనం పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్చార్యులు, అర్చకులు మయూరం బాలాజీ చార్యులు, దాత హెచ్ఎం రాజేశ్వరి, ఉపాధ్యాయునిలు సుమిత్ర, లక్ష్మి, శైల కుమారి, ఉపాధ్యాయులు మధుమంచి ప్రసాద్ పాల్గొన్నారు.



# ప్రమాదవశాత్తూ పలుచోట్ల ఇద్దరు మృతి

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల పరిధిలోని ఒకే రోజు ఇద్దరు ప్రమాదవశాత్తు మృతి చెందిన సంఘటన బుధవారం కనేకల్ మండలం పరిధిలోని చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఒకరు ఉరివేసుకొని చనిపోయారు. మరోకరు ద్విచక్ర వాహనంపై కాలు జారుపడి క్రిందకు పడి తలకు దెబ్బలు తగిలి చనిపోయారు. కనేకల్ మండల పరిధిలోని ఉడేగోళం గ్రామంలో ఈశ్వర అనే వ్యక్తి తాగుడుకు బానిస భార్య కావేరి ప్రతిరోజు కూలి పనులకు వెళ్లి ఆ వచ్చిన డబ్బుతోనే తన ఇంటి సంసారాన్ని నడిపేది, వీరికి ఒక కొడుకు కూడా ఉన్నాడు. ఈశ్వర పనికి వెళ్లకపోగా రోజు భార్యతో గొడవపడేవాడు. మంగళవారం రోజున భార్య కూలీ పని నుండి రాగానే తనకు తాగడానికి డబ్బులు కావాలని భార్యతో గొడవపడ్డాడు. భార్య నా దగ్గర డబ్బులు లేవు నేను ఇవ్వలేనని చెప్పడంతో మనస్థాపం చెందిన ఈశ్వర ఉరి వేసుకుని చనిపోయాడు అని పోలీసులు తెలిపారు. ఇది ఇలా ఉండగా మంగళవారం రోజున అదే రాత్రి కనేకల్ క్రాసింగ్ నందు ప్రమాదవశాత్తు ఒక మహిళ చనిపోయినది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు రాకెట్ల గ్రామస్తులైన అనసూయమ్మ సత్యనారాయణ ఇద్దరు మోటారు బైక్ పైన కనేకల్ క్రాస్ మీదుగా కదరంపల్లి ఊరికి వెళుతుండగా మార్గమధ్యలో సత్యనారాయణ భర్తకు మూత్ర విసర్జన కోసం మోటర్ బైక్ని పక్కకు నిలబెట్టి మూత్ర విసర్జన చేసిన తర్వాత ఊరికి వెళ్లేందుకు సత్యనారాయణ బైకు మీద కూర్చుని తన భార్యను అనసూయమ్మను బైక్ మీద ఎక్కి కూర్చో మనగా అనసూయమ్మ మోటర్ బైక్ వెనుక సీటు మీద కూర్చుని పోయేటప్పుడు కాలుజారి పడిపోగా తలకు దెబ్బలు తగలడంతో దగ్గరలోనే ఉన్న కణేకల్ క్రాసింగ్ లోని ఆర్డిటి ఆసుపత్రికి తరలించగా అక్కడ ఉన్న డాక్టర్లు అనసూయమ్మ పరీక్షించి మేలైన చికిత్స కోసం బళ్లారి కి తరలించాలని చెప్పగా భర్త ఆమెను బళ్ళారి తీసుకొని వెళుతుండగా మార్గమధ్యంలోనే చనిపోయినట్లు పోలీసులు తెలిపారు. వీరిని పోస్టుమార్టంకు తరలించినట్లు తెలిపారు.



# కాలువపల్లి గ్రామంలో పేకాట శిబిరంపై దాడి

## 12 మంది అరెస్ట్... రూ.5220ల నగదు స్వాధీనం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కాలువపల్లి గ్రామములో పీర్ల చావడి వద్ద పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు ఎస్ఐ శివ పోలీసులతో పేకాట శిబిరంపై బుధవారం దాడి నిర్వహించగా పేకాట ఆడుతున్న 12 మంది ని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 5220 రూపాయల నగదును మరియు పేకాట ముక్కలను స్వాధీనం చేసుకొని వీరిపై పెట్టి కేసు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ శివ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శివ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించిన ఆచార్య హెచ్. సుదర్శన్ రావు

## వీసీకే శుభాకాంక్షలు తెలిపిన ఆచార్యులు బోధన బోధనేతర సిబ్బంది



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురము నూతన ఉపకులపతిగా ఆచార్యులు హెచ్. సుదర్శన రావు బుధవారం భాధ్యతలను స్వీకరించారు. యూనివర్సిటీ ఇంచార్జ్ వి.సి. గా ఉండి, రెగ్యులర్ వి.సి. గా మళ్ళీ యూనివర్సిటీకి రావడం గర్వకారణం అని, అనుభవానికి పట్టం అన్నట్లు గా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారి చేసిందని పలువురు ఆచార్యులు అన్నారు. అనంతరం ఉపకులపతి మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయం అబివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. వర్శిటి అభివృద్ధికి ప్రతి ఉద్యోగి తోడ్పాటును అందించాలని కోరారు. రాబోవు కాలంలో యూనివర్సిటీని మరింత ఉన్నత స్థానానికి తీసుకెళ్ళడానికి తగిన కృషి అందరి సహకారంతో చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య, ఉపకులపతి ఓ ఎస్ డి ఆచార్య ఎన్. దేవన్న, వర్సిటీ డైరెక్టర్లు, జేఎన్టీయూఏ సిఈఏ కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, పులివెందుల కళాశాల ప్రిన్సిపాల్, కలికిరి కళాశాల ప్రిన్సిపాల్, హెచ్ ఓ డి లు, భోధన సిబ్బంది, కోఆర్డినేటర్లు, అడహక్ సిబ్బంది, భోధనేతర సిబ్బంది, ఔట్సోర్సింగ్ సిబ్బంది పలువురు పుష్ప గుచ్చాలు ఇచ్చి అభినందనలు తెలిపారు.

# తగ్గుపర్తి గ్రామంలో రీ సర్వేను తనిఖీ చేసిన ఆర్డిఓ వసంత బాబు



**బెలుగుప్, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని తగ్గుపర్తి గ్రామంలో రీ సర్వే కార్యక్రమాన్ని కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజనల్ అధికారి జి.వసంత బాబు బుధవారం తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి వసంత బాబు మాట్లాడుతూ సర్వే కు వెళ్ళే ముందు సంబంధిత రైతులకు తప్పకుండ సమాచారం ఇవ్వాలని, హాజరు కానీ రైతులకు కనీసం 3 సార్ల వరకు అవకాశం ఇవ్వాలని, రీ-సర్వే పనులను పూర్తి చేయాలనీ అధికారులను అదేశించారు మరియు అలాగే రైతులు రీ-సర్వే లో పాల్గొని అధికారులకు సహకరించాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ షర్మిల, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు మరియు గ్రామ ప్రజలు(రైతులు) పాల్గొనడం జరిగినది.

## అహుడ అభివృద్ధికి కలిసి పని చేద్దాం..

### పలు ప్రతిపాదనలు జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కి సమర్పించిన అహుడా చైర్మన్ టి.సి.వరుణ్...

### తమ సంపూర్ణ సహకారం ఉంటుందని కలెక్టర్ భరోసా...



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : నగరీకరణలో నవీకరణను జోడించి అహుడ అభివృద్ధికి కలిసి పని చేద్దామని అనంతపురము – హిందూపురము అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ టీ.సీ.వరుణ్ అన్నారు. బుధవారము ఆయన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ని కలెక్టరేట్ లో కలిసి అహుడ అభివృద్ధి కోసం రూపొందించిన పలు ప్రతిపాదనలను జిల్లా కలెక్టర్ కి సమర్పించారు. ఈ సందర్భంగా ఇద్దరి మధ్య అహుడా అభివృద్ధి విషయమై సుదీర్ఘ చర్చ జరిగింది. పట్టణీకరణ విషయంలో మరి ముఖ్యంగా పౌరుల భూ భద్రత సంరక్షణ కోసం చైర్మన్ టి.సి.వరుణ్ తీసుకుంటున్న పలు చర్యలను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. మీకు మా వంతు సహకారం సంపూర్ణంగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో డిజిటలైజేషన్ ద్వారా పౌరులకు భూ హక్కు సంరక్షణ కల్పించేందుకు రూపొందించి అవలంబిస్తున్న విధానాల గురించి అహుడ చైర్మన్ టి.సి.వరుణ్ వివరించారు.

# జగన్ దుశ్శాసనుడికి వారసుడా?

### క్రూరమనస్తత్వం ఉన్న నేరగ్రస్తుడా?

### మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కాలవ

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రిగా, ఒక పార్టీ అధ్యక్షుడిగా, ప్రస్తుతం ఎమ్మెల్యే గా ఉన్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కౌరవసభలో మహాసాధ్వి ద్రౌపది బట్టలూడదీసిన దుశ్శానుడికి వారసుడా ? లేక నేరస్థులను రక్షించే క్రూరమనస్తత్వం ఉన్న నేరాగ్రస్తుడా ? అంటూ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఎద్దేవా చేశారు. స్థానిక రోడ్లు భవనాల అతిథి గృహంలో ఆయన బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. దళితుడిని చితకబాదిన కేసులో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని ఇటీవల పోలీసులు అరెస్ట్ చేశారు. వారి బాధ్యతను వారు నిర్వర్తించారు. అయితే వల్లభనేని వంశీని పరామర్శించడానికి వైఎస్ జగన్ వెళ్లి వచ్చిన తరువాత చట్టాన్ని పరిరక్షించే పోలీసులపై అవాకులు, చెవాకులు పేలడం, మా ప్రభుత్వం వచ్చిన తరువాత సప్తసముద్రాల ఆవతల ఉన్నా, తీసుకొచ్చి బట్టలూడదీస్తామని మాట్లాడిన వ్యాఖ్యలు సభ్యసమాజం తలదించుకునేలా ఉన్నాయని ధ్వజమెత్తారు. రాజ్యాంగాన్ని ధిక్కరిస్తూ వంశీలాంటి నేరస్థుల కొమ్ముకాస్తున్న వైఎస్ జగన్ కు రాష్ట్రంలో తిరిగే అర్హత లేదని వ్యాఖ్యానించారు. శాంతి భద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న పోలీసులనే బట్టలూడదీయించి బజారుకీడుస్తానంటూ చేసిన హెచ్చరికలు ఆయన పైశాచిక మనస్తత్వానికి నిదర్శనమని దుయ్యబట్టారు. అలాంటి వ్యక్తి ఎమ్మెల్యే గా కూడా అనర్హుడని



ఆరోపించారు. తిరిగి తానే అధికారంలోకి వస్తానని జగన్ పగటి కలలు కంటున్నాడని, రాబోయే 20 ఏళ్లు చంద్రబాబే ముఖ్యమంత్రిగా కొనసాగుతారని స్పష్టం చేశారు. నేరారోపణలు ఎదుర్కొంటున్న నేతలను పార్టీకి దూరం పెట్టడం ఆనవాయితీ అన్నారు. తరువాత నేరం రుజువయితే క్రమశిక్షణ చర్యలు ఉంటాయన్నారు. జగన్ పాలనలో టీడీపీ కార్యాలయంపై దాడులు చేయించిన వల్లభనేని వంశీని అరెస్ట్ చేస్తే. జైలుకు వెళ్లి అతన్ని పరామర్శించడం చూస్తుంటే జగన్ నేరస్తులకు కొమ్ముకాస్తున్నట్లు స్పష్టం అవుతోందన్నారు. చట్టసభలో మహిళలపై నీచమైన భాషను వాడిన , దళిత యువకుడిని నిర్బంధించి, వేధించిన నేరస్థుడిని వెనకేసుకురావడం చూస్తుంటే వికృత మనస్తత్వం ఉన్నవారికి జగన్ రక్షకుడిగా తయారైనట్లు తెలుస్తోందన్నారు. వ్యవస్థలను భయపెట్టడం, నేరస్థులను ప్రోత్సహిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం, అత్యంత క్రూరమైన నేరస్థుల మనస్తత్వమని కాలవ విమర్శించారు. తన ఐదేళ్ల పాలనలో జగన్ రాష్ట్రాన్ని అన్ని విధాలా దివాళా తీయించారన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారం, తన అనుభవం, పాలనా సామర్థ్యంతో చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజారంజకమైన పాలన నడుస్తోందన్నారు. అన్ని రంగాల్లో రాష్ట్రాన్నిముందుకు తీసుకెళ్లడంతో పాటు నేరస్థుల పట్ల కఠినాతి కఠినంగా వ్యవహరించడం జరుగుతోందన్నారు. తప్పుచేసేవారు భయపడే విధంగా పాలన సాగుతోందని, ప్రజలు బాబు పాలలను విశ్వసిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. జగన్ చెత్త బెదిరింపులకు పోలీసులు బెదరరని హెచ్చరించారు.




# కూటమి శ్రేణులకు లీగల్ కష్టాలు!

## కథనం -1

ఆంధ్ర ప్రదేశ్‌లో 2024 వైసీపీ ఓడిపోయి కూటమి ప్రభుత్వం పాగావేసింది. అది కూడా భారీ మెజారిటీతో అత్యధిక స్థానాల్లో గెలుపొందింది. అందుకు తెలుగు తమ్ముళ్లు, కాషాయం నేతలు, గ్లాస్ పార్టీ శ్రేణులు ఇలా వారు వీరు కాదు.. లక్షలాదిమంది ఎంతో సంతోషపడ్డారు. ఇది తమందరి విజయమని సంబరాలు చేసుకున్నారు. అయితే వారి ఆనందం రాష్ట్ర వ్యాప్తంగా పలు న్యాయస్థానాల్లో అసంతృప్తులకు గురి చేస్తోందని తెలిసింది. అందుకు ప్రధాన కారణం ప్రభుత్వం మారినా వైసీపీ ఏర్పాటుచేసిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు, ఏజీపీ లే కొనసాగుతూ ఉండడమే ప్రధాన కారణంగా పలువురు న్యాయవాదులు చర్చించుకుంటున్నారు.


GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT
HOME (COURTS.A) DEPARTMENT
ORDER:
NOTIFICATION
(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)
HARISH KUMAR GUPTA
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

**అనంతపురం లీగల్, మేజర్ న్యూస్ :** వాస్తవానికి ప్రభుత్వం మారిన వెంటనే ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ ప్రభుత్వానికి చెందిన న్యాయవాదులనే అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు గా, ఏజీపీలుగా నియమిం చడం జరిగేది. తద్వారా ఆయా ప్రభుత్వానికి చెందిన అభిమానులకు, శ్రేణులకు, కార్యకర్తలకు, దిగువ శ్రేణి నాయకు లకు కోర్టులో న్యాయపరంగా బెయిల్ సునాయాసంగా అందేవి. అయితే వైసిపి వారు ఏర్పాటు చేసిన ఏపీపీలు, ఏజీపీలు కావడంతో ఆ పార్టీకి చెందిన వారికి మాత్రమే ఆ ఏపీపీలు, ఆ ఏజీపీలు పనిచేసి పెట్టేలా పలు న్యాయస్థానాల్లో వ్యవహారం తయారైందని కూటమిశ్రేణులు ఆరోపిస్తున్నాయి.

### లీగల్ లేకపోతే కూటమి ప్రభుత్వానికి గడ్డు కాలమే!!

గత వైసిపి ప్రభుత్వం 13-6-2023లో ఎంపిక చేసిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ఏజీపీలు ప్రభుత్వం మారినా కూటమి ప్రభుత్వంలోనూ కొనసాగుతూ ఉండడంపై ముఖ్యంగా కూటమి శ్రేణులకు సంబంధించిన ఆ ఫైల్లు, ఆ కేసులకు సంబంధించి అతి గతి లేకుండా పోతోంది. మరి ముఖ్యంగా బెయిల్ లకు సంబంధించి ప్రతి దానికి కొర్రివేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిసింది. అదే వైసిపికి సంబంధించిన వారివైతే సకలం వారే చూసుకుంటూ న్యాయపరంగా ఎలాంటి సమస్య లేకుండా చేస్తున్నారని సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల ఈ సమస్య ఒక ఎత్తు అయితే గుంతకల్లు నియోజవర్గానికి చెందిన గుత్తి న్యాయస్థానంలో సమస్య మరింత జటిలంగా తయారైందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం పార్టీని నమ్ముకున్న శ్రేణులకు లీగల్ గా న్యాయం జరిగేలా కూటమి ప్రభుత్వానికి చెందిన ఏపీపీలను, ఏజీపీలను నియమించాలని పలువురు న్యాయవాదులు **"మేజర్ న్యూస్"** వద్ద తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# దాసోహం... దాసోహం.. దాసోహం...

▸▸ మొదటి పేజీ తరువాయి

### తల్లిదండ్రుల గర్భశోకం పట్టని అధికార యంత్రాంగం..

అనంత జిల్లాలో రెండు నెలల వ్యవధిలో ఒకరు కాదు ఇద్దరు కాదు ముగ్గురు విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడ్డారు. ఓవైపు ఫీజుల ఒత్తిడి.. మరోవైపు పరీక్షలు సమీపిస్తుండడంతో ఆయా విద్యా సంస్థల యాజమాన్యాల ర్యాంకుల రాపిడితో ఇంటర్మీడియట్ విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నా రు. ఈ క్రమంలోనే రెండు నెలల వ్యవధిలో ముగ్గురు విద్యార్థులు ఆత్మహత్యల కు పాల్పడ్డారు. బాగా చదువుకోవాలని ఉన్నత స్థానాల్లో నిలదొక్కుకోవాలని అప్పులు చేసి మరి విద్యార్థులను ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు పంపిన విద్యార్థుల ప్రాణాలు గాల్లో దీపాలుగా మారాయి. ఈ క్రమంలోనే ముగ్గురు విద్యార్థులు తిరిగిరాని లోకాలకు వెళ్తే ఆ తల్లిదండ్రుల గర్భ శోకం కూడా జిల్లా అధికార యంత్రాంగానికి పట్టడం లేదంటే ఇంతకు మించిన దౌర్భాగ్యం మరొకటి ఉంటుందా..? అసలు జిల్లాలో విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు న్యాయం జరుగుతుందా..?


సూర్య
10 Feb 2025 - Page 4
ఫీజుల దాహంతో ప్రైవేట్ కార్పొరేట్ ఇంటర్మీడియట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విచక్షణ రహితంగా వ్యవహరిస్తున్నాయి.
ఫీజ్ డ్యూ.. నో ఎగ్జామ్..

### నోటీసులు వెంటనే ఇస్తామన్నమాట ఇప్పటికైనా నిలబెట్టుకుంటారా.. ఆర్ ఐ ఓ కు నేటి దినపత్రిక సూర్య ఛాలెంజ్..

రెండు నెలల వ్యవధిలో ముగ్గురు విద్యార్థులు మృతి చెందితే ఇంతవరకు ఆర్ ఐఓ కార్యాలయం నుండి విద్యార్థులు మృతి చెందిన కళాశాలలకు కనీసం ఒక్క నోటీసు కూడా వెళ్లలేదన్నది నిష్ఠూర సత్యం. చర్యలు తీసుకుంటారా తీసుకోరా విచారణ అనంతరం ఏం జరుగుతుందన్నది పక్కన పెడితే.. కనీసం నోటీసు కూడా ఇవ్వకపోతే విద్యార్థుల తల్లిదండ్రులలో ఆత్మస్థైర్యం ఎలా ఉంటుంది. నేటి దినపత్రిక సూర్య ఇదే



## ఈ భవనాలు భద్రమేనా?

రక్షణ చర్యలు పాటించని విద్యాసంస్థలు..

కమర్షియల్ కాంప్లెక్స్ లలో కూడా కళాశాలల

విషయాన్ని ఆర్ఐఓ వద్ద ప్రస్తావించగా.. వెంటనే ఇస్తామన్న ఆర్ఐఓ అధికారి ఇప్పటికైనా మాట నిలబెట్టుకుంటారా..?


కార్పొరేట్ మరణకూపాల్లో ఆ నలుగురు

# కేంద్ర ప్రభుత్వ పథకాలు గ్రామాలకు చేరాలి



పుట్టపర్తి /పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గ్రామస్థాయి వరకు చేరుతున్నాయో లేదో ప్రతి బిజెపి కార్యకర్త పరిశీలిం చాల్సి ఉందని 20 సూత్రాల కార్యక్రమాలు అమలు చైర్మన్ లంకా దినకర్ పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం పుట్టపర్తి లోని బిజెపి కార్యాలయంలో శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లంక దినకర్ మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లాలోని కేంద్ర ప్రాయోజిత పథకాలు, ప్రాజెక్టులు, వివిధ సామాజిక కార్పొరేషన్లకు సంబంధించిన ముఖ్య సమస్యలపై చర్చించారు. కార్యక్రమాల అమలులో ఏవైనా లోపాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కొండమరాజు, మీడియా కన్వీనర్ జ్యోతి ప్రసాద్, ప్రధాన కార్యదర్శిలు అమరేంద్ర, కత్తి రాజారెడ్డి, మేకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎఐసి ఎస్కేయూతో ఎస్వీ డిగ్రీ,పిజి కళాశాల ఒప్పందం కొనసాగింపు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం ఎస్వీ డిగ్రీ,పిజి కళాశాల అటల్ ఇంక్యూబేషన్ సెంటర్ (ఎఐసి) ఎస్కెయూ తో ఒప్పందాన్ని కొనసాగిస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ నాగభూషణ రాజు తెలిపారు.బుధవారం ఎఐసి తో కొనసాగింపు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసి కళాశాల యాజమాన్యంతో ఇరువురు మార్చుకోవడం జరిగిందన్నారు. ఈ ఒప్పంద ముఖ్య ఉద్దేశం కొత్త వ్యాపార ఆలోచనలతో వచ్చే విద్యార్థులకు స్టార్టప్ సాయం, మోటార్స్ ఏర్పాటు,ఉద్యోగాలు సృష్టించడానికి, విద్యార్థులు జీవన నాణ్యతను మెరుగుపరచానికి,వ్యాపార రంగాల్లో స్థిరపడడానికి, విద్యార్థుల్లో దాగిఉన్నటువంటి ఆలోచనలను వెలికితీయడానికి తదితర అంశాలపై ఎఐసి సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి.ప్రసాద్,ఎఐసి మేనేజర్ సి.చంద్రమౌళి, ఎఐసి అసోసియేట్ పి.జ్యోతి, కళాశాల ఎఐసి కన్వీనర్ డా.ఎస్.రిజ్వానా బేగం పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ షాపింగ్ దుకాణాల తనిఖీ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఎస్సీ కార్పొరేషన్ కు చెందిన నగరంలోని టవర్ క్లాక్, కలెక్టరేట్ సమీపంలోని షాపింగ్ దుకాణాలను రాష్ట్ర మాల వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డా. విజయ్ కుమార్ , కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ కు చెందిన దుకాణాలను లీజుకు తీసుకున్న వారి రికార్డులను పరిశీలించి, పెండింగ్లో ఉన్న దుకాణాల బాడుగలను సకాలంలో బాడుగలు చెల్లిస్తే, కార్పొరేషన్ కు నిధులు సమకూరుతాయని తెలిపారు. బాడుగల సొమ్మును వెంటనే కార్పొరేషన్ కు చెల్లించాలని అయినా సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఇంచార్జ్ ఈడి రాధిక, కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్డీటీ, దాతల సహకారంతో పోలీస్ రక్షక్ ప్రీ ప్రైమరీ స్కూలుకు 40 టేబుల్స్ అందజేత

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో నిర్వహిస్తున్న పోలీస్ రక్షక్ ప్రీ ప్రైమరీ స్కూలు కు ఆర్డీటీ , భవిష్య ఇరిగేషన్స్ వారు సహకరించారు. రూ. 1.40 లక్షలు విలువ చేసే 40 టేబుల్స్ అందజేశారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ , ఆర్డీటీ మహిళా సాధికారత విభాగం డైరెక్టర్ విశాల ఫెర్రర్ బుధవారం పోలీస్ రక్షక్ ప్రీ ప్రైమరీ స్కూలును సందర్శించారు. పిల్లలతో కాసేపు ముచ్చటించారు. స్కూలులో ఉన్న సౌకర్యాలు, తరగతుల నిర్వహణ, పరిసరాలను పరిశీలించారు. పోలీసు పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఆర్డీటీ వారు ఇదివరకే స్పానిష్ టీచర్ కేటాయించడం ముదావహమని... రూ. 1.40 లక్షల విలువ చేసే 40 టేబుల్స్ అందజేసిన ఆర్డీటీ సంస్థను ,భవిష్య ఇరిగేషన్స్ యజమాని చల్లా శ్రీనివాసులును జిల్లా ఎస్పీ అభినందించారు. ఈకార్యక్రమంలో అనంతపురం అర్బన్ డీఎస్పీ శ్రీనివాసరావు, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, సి.ఐ లు క్రాంతికుమార్, ధరణీకిశోర్, విశ్వనాథచౌదరి, ఆర్ ఐ మధు, ఆర్డీటీ హౌసింగ్ విభాగం డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, తదితరులు పాల్గొన్నారు.





# సంక్షేమ పథకాలపై ప్రచారం కల్పించడంలో అధికారులు విఫలం



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లడంలో అధికారులు సరైన దృష్టి సాధిం చడం లేదని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర అధికారులపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాల యంలో 20 సూత్రాల కమిటీ రాష్ట్ర చైర్మన్ లంక దినకర్ అధ్యక్షతన జిల్లా అధికారులతో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నా యని, వీటిని క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు సక్రమంగా అందే విధంగా స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లడంలో ప్రభుత్వ అధికారులు విఫలమయ్యారని అసంతృప్తిని వ్యక్తం చేశారు. కొత్తచెరువు లోని ఎన్టీఆర్ కాలనీలో నివాసమున్న పేదలకు సరైన మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారికి త్రాగునీరు,రోడ్లు,డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలని జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లారు. పుట్టపర్తి మున్సిపాలిటీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, శాశ్వత నివారణ కోసం అండర్ డ్రైనేజీ నిర్మాణమే పరిష్కార మార్గమని తెలిపారు. పుట్టపర్తి శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా నిర్వహించే అవకాశం ఉందని, దేశ విదేశాల నుంచి పది లక్షల మంది భక్తులు పుట్టపర్తికి విచ్చేస్తారని ఎమ్మెల్యే గుర్తు చేశారు అందుకు తగిన ఏర్పాట్లు ప్రభుత్వం చేయాల్సి న అవసరం ఎంతైనా ఉందని, అందుకు ఇప్పటి నుంచే ఆయాశాఖల జిల్లా అధికారులు తగిన ప్రణాళికలను సిద్ధం చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యే ప్రస్తావించిన అంశాలు ఎంతో ముఖ్యమైనవని వాటి పరిష్కారాం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సత్వరమే పనులు జరిగేలా చూస్తామనీ 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ పేర్కొన్నారు.

# అమరాపురంలో వైసీపీకి గట్టి షాక్

**- జడ్పీటీసీ స్వారక్క నరసింహమూర్తితో పాటు తెదేపాలో చేరిన పలు వైసిపి కుటుంబాలు**

**- పసుపు కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి**



మడకశిర, మేజర్ న్యూస్ :అమరాపురం జడ్పీటీసీ స్వారక్క నరసింహా మూర్తి తో కలిసి పలు వైసీపీ కుటుంబాలు పార్టీ కి రాజీనామా చేసి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో చేరారు. స్థానిక పట్టణంలోని ఆర్అండ్‌బి విశ్రాంత భవనం వద్ద పార్టీ లోకి చేరిన అమరాపురం జడ్పీటీసీ స్వారక్క నరసింహామూర్తి తో పాటు పలు వైసీపీ కుటుంబాలకు వారు పసుపు కండువా కప్పి సాధారంగా పార్టీ లోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా జడ్పీటీసీ స్వారక్క నరసింహామూర్తి మీడియా తో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలో నడిపిస్తున్న విధా నాన్ని మెచ్చి అదేవిధంగా నియోజకవర్గం అభివృద్ధి కి అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, గుండుమల తిప్పేస్వామి పాలన మెచ్చి పార్టీ లో చేరమన్నారు. గత ఐదేళ్లా వైసీపీ పాలనలో నాయకత్వ లోపం తో నమ్ముకున్న ప్రజలకు న్యాయం చేయలేకపో యామన్నారు. కూట మి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 8 నెలలకే నియోజకవర్గంలో అన్ని రంగాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, గుండుమల తిప్పేస్వామి నాయకత్వంలో పనిచేయాలని భా వించి టిడిపిలో చేరడం జరిగిందని అమరాపురం జడ్పీటీసీ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్ గణేష్, మడకశిర ఎస్సీ సెల్ అధ్యక్షుడు జై కుమార్, మాజీ ఎంపీపీలు కృష్ణమూర్తి, రామిరెడ్డి, చంద్రప్ప, మైనార్టీ నాయకులు దాదు, ప్రసాద్, నాగరాజు, మాజీ సర్పంచ్ పాండు, పర మేశ్వరప్ప, మంజు తారక్, శివకుమార్, నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మాల, మాదిగల ఆర్థిక అభివృద్ధికి చర్యలు

**- ఏపీ మాల వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పి. విజయ్ కుమార్**



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** ఎస్సీల ఆర్థికాభివృద్ధే ప్రధాన ధ్యేయంగా పనిచేయనున్నామని ఏపీ మాల వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పి. విజయ్ కుమార్ తెలిపారు. బుధవారం మధ్యాహ్నం స్థానిక దామోదరం సంజీవయ్య భవనంలోని ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చాంబర్లో ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏపీ మాల వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పి. విజయ్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఎస్సీ కార్పొరేషన్ బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు.ఎస్సీలకు చెందిన మాల, మాదిగల ఆర్థిక అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. గతం కన్నా మిన్నగా వారికి మెరుగైన అవకాశాలు కల్పిస్తామన్నారు. వారి ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా తాము పనిచేస్తామన్నారు. అ కార్పొరేషన్ కార్యాలయాల్లో ఎస్సీలకు అందిస్తున్న పథకాలు,సేవలపై సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగాఏపీ మాల వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కె.కమలమ్మ మాట్లాడుతూ అనంతపురం జిల్లాకు విచ్చేసిన చైర్మన్ దృష్టికి జిల్లా సమస్యలను తీసుకువచ్చామన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రాధిక మాట్లాడుతూ ఎస్సీలకు అందిస్తున్న పథకాలపై చైర్మన్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారన్నారు. వారి సూచనల మేరకు కార్యాచరణ ప్రణాళికను తయారు చేసుకొని ముందుకు వెళ్తామని తెలిపారు.

# ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ



అగళి మేజర్ న్యూస్ : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం పెనుకొండ డివిజన్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మంజువాణి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నందు ల్యాబ్,ఫార్మసీ లేబర్ రూము తనిఖీ చేయడం జరిగింది. అనంతరం ఎన్ సి డి సి డి మరియు ఆర్ సి హెచ్ ప్రోగ్రామ్స్ మరియు ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్స్ జనరల్ వెరిఫికేషన్ చేశారు. అనంతరం నిర్మాణంలో ఉన్న ల్యాబ్ రూమును, సబ్ సెంటర్, అగళి గ్రామ సచివాలయం లను తనిఖీ చేశారు. అనంతరం ఎమ్మెల్ హెచ్ పి లకు ఆసుపత్రిలో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆల్ ప్రోగ్రామ్స్ లపై తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం రామాపురం లోని 104 సర్వీస్ ను తనిఖీ చేస్తూ, ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం సర్వీస్ కు హాజరైనారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివానంద డాక్టర్ గాయత్రి పీహెచ్ఎన్ లక్ష్మీ దేవమ్మ సూపర్వైజర్ లు నర్సారెడ్డి, జయమ్మ, తదితర సిబ్బంది ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# ముగిసిన బీసీ లోన్ల దరఖాస్తుల పరిశీలన

**- ఎంపీడీవో సాయి మనోహర్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో బీసీ లోన్లకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల యొక్క విద్యార్హత కుల, ఆదాయం తదితర సర్టిఫికెట్లను ఎంపీడీవో సాయి మనోహర్ ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ బ్యాంకుల మేనేజర్లు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో సాయి మనోహర్ మాట్లాడుతూ మొత్తం ఈ బీసీ లోన్లకు 673 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారని, ఇందులో భాగంగా ఈ నెల 18వ తేదీ, 19వ తేదీ దరఖాస్తుల పరిశీలనలో 512 మంది లబ్ధిదారులు హాజరు కావడం జరిగిందని తెలిపారు. ఈ లోన్ల దరఖాస్తుల పరిశీలన సజావుగా నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి లబ్ధిదారుడు సబ్సిడీ కోసం కాకుండా ఇండస్ట్రీ యూనిట్ స్థాపించాలన్న ధ్యేయంతో అందరూ ముందుకు రావాలని వారు తెలిపారు. స్వర్ణాంధ్ర ప్రదేశ్ లో భాగంగా ఈ లోన్ల ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. స్వయం ఉపాధి పనులు చేయి తొ కొరకే ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ బీసీ లోన్ల ప్రక్రియ ముఖ్య ఉద్దేశం ప్రతి ఒక్కరూ కూడా ఒక ఉపాధిని కల్పించుకొని తమ కుటుంబాన్ని పోషించుకునే అవకాశం రావడం మంచి శుభదాయకమని తెలిపారు. తదుపరి వివిధ బ్యాంకుల మేనేజర్లు ఈ లోన్ల ప్రక్రియపై తగు సూచనలు ఇచ్చి, ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే జీవితం సుఖవంతమవుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ అధికారులు, సిబ్బంది, పట్టణ వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

### ప్రాణం తీసిన

# ఆన్లైన్ బెట్టింగ్

**-రైలు కింద పడి యువకుడి దుర్మరణం**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ఆన్లైన్ బెట్టింగ్ ఓ యువకుడి ప్రాణం తీసింది. హిందూపురం రైల్వేపోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని సత్యసాయినగర్కు చెందిన యనమల అశోక్ (32) అనే యవకుడు రియల్ స్టేట్వ్యాపారం చేస్తున్నాడు. రెండు రోజుల క్రితం ఇంటిమీద బ్యాంక్లో రూ. 8లక్షలు రుణం తీసుకున్నాడు. ఇందులో రూ. 2లక్షలు అప్పు చెల్లిం చాడు. రూ. 1లక్ష బార్య ధరణి ఖాతాలో జమచేశాడు. మిగిలిన రూ. 5లక్షలు ఇటుకల బట్టి ఏర్పాటుచేసుకోవాలని నిర్ణయించుకున్నాడు. అయితే ఆన్లైన్ గేమ్ అలవాటు ఉన్న అశోక్ రెండు ఆన్లైన్ గేమ్లో పొగొట్టుకున్నాడు. దీనితో మంగళవారం బ్యాంకులో బంగారు తాకట్టు పెట్టి డబ్బు తెస్తానని చెప్పి వెళ్ళాడు. మధ్యాహ్నం 1 గంటల సమయంలో భార్యకు ఫోన్ చేసి రావటానికి లేట్ అవుతుంది మీరు భోజనం చేయండని చెప్పాడు. తరువాత సాయంత్రం ఫోన్ చేస్తే నాట్ రీచబుల్ అని వచ్చింది. దీంతో కుటుంబ సభ్యులు ఆందోళన పడ్డారు. రాత్రి తన ద్విచక్ర వాహనాన్ని కేతిరెడ్డి కాలనీ సమీపంలోని ట్రాక్ వద్ద ఉంచి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. బుధవారం తెల్లవారుజామున రైల్వే కీమెన్ సమాచారం మేరకు హిందూపురం రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. పట్టాల సమీపంలో ఉన్న ద్విచక్ర వాహనంలో ఉన్న ఆధారాలను బట్టి మృతిని అశోక్ కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. దీంతో కుటుంబ సభ్యులు అక్కడికి వెళ్లి మృతదేహాన్ని చూసి గుర్తించి బోరున విలపించారు. అనంతరం అశోక్ భార్య ధరణి ఫిర్యాదు మేరకు హిందూపురం రైల్వే జమిందార్ శ్రీనివాసులు కేసు నమోదు చేసుకుని పోస్ట్ మార్టం నిమిత్తం ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

### విద్యార్థులకు

# కంటి అద్దాలు పంపిణీ

**- డిప్యూటీ డి ఎం హెచ్ వో సెల్వియా సాల్మన్**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు కంటి వైద్య చికిత్సలు జరుగుతున్నాయని, తదుపరి ఉచితంగా కంటి అద్దాలు కూడా పంపిణీ చేస్తున్నామని, ఇందులో భాగంగానే మండల పరిధిలోని దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 21 మంది బాలికలకు ఉచితంగా కంటి అర్థాలను పంపిణీ చేయడం జరిగిందని డిప్యూటీ డిఎంహెచ్వో సెల్వియా సల్మాన్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పుష్పలత, ఆప్తాల మీకు ఆఫీసర్ ఉరుకుందప్ప ఆధ్వర్యంలో కంటి అద్దాలను పంపిణీ చేయడం నిజంగా శుభదాయకమని తెలిపారు. ధర్మవరం మండలంలోని అన్ని



పాఠశాలలోని విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించామని అందులో ఎవరికైతే అద్దాలు అవసరము అవుతాయో వారిని మాత్రమే ఎంపిక చేసి నివేదికను ఉన్నతాధికారులకు తెలపడం జరిగిందన్నారు. అందులో భాగంగానే ఈరోజు కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. తదుపరి కంటి పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి విద్యార్థినీలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శివమ్మ ఎంఎల్ హెచ్ పి – అనిత ,ప్రిన్సిపాల్ చంద్రకళ పాల్గొన్నారు.

# కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఖాతాదారులకు వివిధ వర్గాల ఆర్థిక అభివృద్ధికి కెనరా బ్యాంక్ అందిస్తున్న సేవలు పథకాలు గురించి బుధవారం ధర్మవరం పట్టణంలోని ఇంటింటా ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని ఆర్ ఎం మురళీమోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మురళీమోహన్ మాట్లాడుతూ సమాజంలోనే అన్ని వర్గాల సంక్షేమ ఆరోగ్య అభివృద్ధి కెనరా బ్యాంకు పలు సేవలందిస్తుందని వ్యవసాయ వాణిజ్య కుటీర పరిశ్రమలకు చేతి వృత్తుల వారికి మహిళా ఆర్థిక అభివృద్ధి పలు పథకాల అమ్ములు చేస్తామని ఖాతాదారులకు అవసరమైతే మరిన్ని సేవలు అందించడానికి ఈ ఇంటింటా ప్రచారం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిస్తున్నారు. ప్రత్యేకించి మహిళా ఆరోగ్యం పరిరక్షణలో భాగంగా కెనరా బ్యాంకు ఎంజెల్ నూతన పథకం ద్వారా మహిళా క్యాన్సర్ కేర్ ట్రీట్మెంట్ కొరకు 10 లక్షలు రూపాయలు వరకు ఆర్థిక సహాయం అందించి పథకాన్ని చేపట్టడం జరిగిందని, ఎందుకుగానో మహిళా ఖాతాల్లో మూడు నెలల కాలపరిమితి వరకు 5000 రూపాయలు నగదు నిలువ చేసి మూడు లక్షల వరకు వైద్య సహాయం అందివ్వడం జరిగిందని 30 వేలను ఉంచిన ఐదు లక్షల వరకు లక్ష రూపాయలు ఉంచిన పది లక్షల రూపాయల వరకు ఉచిత క్యాన్సర్ ట్రీట్మెంట్ కొరకు సహాయం అందిస్తున్నారు ఈ కార్యక్రమంలో స్థానిక బ్యాంకు మేనేజర్ మెయిన్ కార్తికేయన్ సెకండ్ బ్రాంచ్ శ్రీధర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## వికలాంగుల సర్టిఫికెట్ల పరిశీలన



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణలంలోని ప్రభుత్వాస్పత్రిలో వికలాంగుల పింఛన్లను వైద్యబృందం బుధవారం పరిశీలించింది. ప్రభుత్వం అనర్హుల పించన్ల ఏరిత వేతకు సర్వేచేపట్టిన విషయం తెలిసిందే, ఇదివరకే మంచానపడిన వారి పింఛన్లను సర్వే చేసింది. ఇందులోభాగంగానే స్థానిక ప్రభుత్వాస్పత్రిలో వికలాంగులకు చెందిన సర్టిపికెట్లను వైద్యబృందం పరిశీలించింది. ఈ పరిశీలన మార్చి 28వతేదీవరకు కొనసాగుతుందని, వారంలో మూడు రోజులపాటు పింఛన్లను పరిశీలించడంజరుగుతుందని ఆస్పత్రి సూపరింటెండెంట్ మాదవి తెలిపారు.

## ఆసుపత్రిలో సిమెంటు రోడ్డు పనులు ప్రారంభం..



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గత కొన్ని సంవత్సరాలుగా సిమెంట్ రోడ్డు లేకపోవడం వల్ల రోగులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొనేవారు. దీంతో ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తర్వాత 23 లక్షల నిధులు మంజూరు చేసింది. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగు తున్న సిమెంట్ రోడ్డు పనులను ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ మాధవి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... ప్రభుత్వం ద్వారా వచ్చిన నిధులతో ప్రభుత్వ ఆసుపత్రిలో కొంతవరకు సిమెంట్ రోడ్డు, పంబ్లింగ్, సివిల్ వర్క్స్, ఎలక్ట్రికల్ వర్క్స్ తదితర పనులను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆసుపత్రికి మరిన్ని నిధులు కావాలన్న ప్రతిపాదనలు కూడా పంపడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముత్యాలప్ప నాయుడు, హెడ్ నర్సు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కెనరా బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోండి

**మేనేజర్ శేఖర్ జోషి**



**రామగిరి మేజర్ న్యూస్ :** మండలంలోని రామగిరి కెనరా బ్యాంకులో ప్రజల అవసరాలు తీరేలా అందిస్తున్న తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు రీజినల్ డివిజనల్ మేనేజర్ శేఖర్ జోషి పిలుపునిచ్చారు. మంగళవారం ఇంటింటికి తిరుగుతూ ప్రజల్ని చైతన్యవంతం చేస్తూ రోడ్ షో నిర్వహించారు .రామగిరి బ్యాంక్ మేనేజర్ శేఖర్ జోషి మాట్లాడుతూ తమ బ్యాంకు డిపాజిట్లపై అధిక వడ్డీని అందించడం జరుగుతుంది. అలాగే ఏంజెల్ సేవింగ్ అకౌంట్స్ మహిళా కోసం ప్రత్యేకంగా రూపొందించడం జరిగిందని వీటిని ఓపెన్ చేసుకోవడం వల్ల క్యాన్సర్ కేర్ ట్రీట్మెంట్ 10 లక్షల వరకు అలాగే యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ 20 లక్షల వరకు ఫ్రీగా అందిస్తామన్నారు ఇవే కాకుండా బ్యాంకు అందిస్తున్న వివిధ రకాల స్కీం లను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు .ఈ కార్యక్రమంలో రీజినల్ ఆఫీస్ సిబ్బంది పెంచల్ రెడ్డి ఓబులేసు మరియు రామగిరి మేనేజర్ చందన్ కుమార్ మరియు నాగరాజు మరియు రామానుజులు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు

**- మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** స్వయం ఉపాధి సబ్సిడీ రుణాలకు ఈ నెల 20వ తేదీ మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు, మధ్యాహ్నం 3 గంటలకు రెండు దపాలలో ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ బీసీ, ఈ బీసీ, కమ్మ, రెడ్డి, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, కాపు, మేదర, కుమ్మర, కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారందరూ కూడా తప్పక హాజరు కావాలని తెలిపారు. వార్డు నెంబర్ 1 నుండి 20వ వార్డు వరకు దరఖాస్తుదారులు ఉదయం 10 గంటలకు, వార్డు 21 నుండి 45 వ వార్డు వరకు దరఖాస్తుదారులు మధ్యాహ్నం మూడు గంటలకు హాజరు కావాలని తెలిపారు. అదేవిధంగా దరఖాస్తుదారులు ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు, జన్మదిన ధ్రువీకరణ పత్రం, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, బ్యాంకు అకౌంట్ పుస్తకం, ఒరిజినల్ డాక్యుమెంట్స్ తీసుకొని హాజరు కావాలని తెలిపారు. మెడికల్ షాపులకు దరఖాస్తు చేసుకున్న వారు బీఫార్మసీ డి ఫార్మసీ సర్టిఫికెట్లు తీసుకొని రావలెనని తెలిపారు.

## కస్తూరిబా బాలికల విద్యాలయంలో సరస్వతి పూజ



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల విద్యాలయం నందు బుధవారం పదో తరగతి విద్యార్థినిలు సరస్వతి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రత్యేక అధికారి రిహానా పదవ తరగతి విద్యార్థులకు తగు సూచనలు ఇచ్చారు. పదవ తరగతి అనేది విద్యార్థి దశలో మొదటి మెట్టు పరీక్షలు బాగా రాసి మంచి మార్కులతో పై చదువులకు వెళ్లాలని విద్యార్థినిలకు దిశా నిర్దేశం చేశారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే సరస్వతి పూజ నిర్వహించి పబ్లిక్ పరీక్షల పట్ల అవగాహన కల్పించారు. పరీక్షలు బాగా రాసి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి నుండి దూడలకు బ్రుసిల్లోసిస్ వ్యాధి టీకాలు

### – పశువైద్యాధికారి రవి నాయక్



నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమాడ మండలం లోని ప్రతి రైతు సేవ కేంద్రాల్లో పశువైద్య సిబ్బంది జాతీయ బ్రుసిల్లోసిస్ వ్యాధి నివారణ టీకాలు ఈ నెల 20 నుంచి 28వ తేదీ వరకు దూడలకు బ్రుసుల్లోసిస్ వ్యాధి టీకాలు వేయనున్నట్లు రెడ్డిపల్లి పశువైద్యా ధికారి రవి నాయక్ తెలిపారు. ఈ సందర్భంగానే ఈ బ్రుసిల్లోసిస్ వ్యాధి దూడ లకి జీవితంలో ఒక్కసారి మాత్రమే వేయడం జరుగుతుం దని, ఈ వ్యాధి పశువుల నుండి మనుషులకు సోకడం వల న వంధ్యత్వ సమస్యలు కలుగుతాయని అందు చేత, పాడి రైతుల వద్ద ఉన్నా ప్రతి ఆడ దూడ లకు బ్రు సిల్లోసిస్ వ్యాధి టీకాలు వేయించుకోవాలని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క పాడి రైతు వినియోగించు కోవాల్సింది గా కోరారు.

## తాగునీరు కోసం బోరుబావి వేయించిన సర్పంచ్



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మేజర్ పంచాయతీ పరిధిలోని ఇంది రానగర్ కాలనీ నందు బుధవారం తాగు నీటి సమస్య వేసవికాలంలో రాకుండా ఉం డాలని ఉద్దేశంతో మేజర్ పంచాయతీ సర్పంచ్ నాగలక్ష్మి రాజు ఆధ్వర్యంలో పం చాయతీ నిధుల ద్వారా నూతన బోరుబావిని వేయించారు సర్పంచ్ మాట్లాడుతూ వచ్చే వేసవి దృష్టిలో ఉంచుకొని పంచాయతీ పరిధిలో తాగునీటి సమస్య రాకూడదనే ఉద్దేశంతో బోరుబావులను త్రవ్విస్తున్నట్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు

## సబ్సిడీ రుణాల కోసం కుప్పలు తెప్పలుగా దరఖాస్తులు



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల వ్యాప్తంగా యువ తకు చేయూతనిస్తూ వారిని ఆర్థికప రంగా ముందుకు తీసుకెళ్లడం కోసం ప్రభుత్వం సబ్సిడీ రుణాల కోసం అభ్య ర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగింది.అందులో మండలంలో 19 పంచాయితీలకు గాను బీసీలకు 34, ఈబీసీల కోసం 3 యూనిట్లు మంజూరైనట్లు ఎంపీడీఓ భాస్కర్ రాయల్ తెలిపారు. నిరుద్యోగులు సబ్సిడీ రుణాల మంజూరు కోసం మండల వ్యాప్తంగా దాదాపుగా 500 మందికి పైగా దరఖాస్తు చేసుకున్న పలువురు నిరుద్యోగ యువత సర్టిఫికెట్లను రెండవ రోజు శింగనమల మండల పరిధిలోని శింగనమలలోని కెనరాబ్యాంకు, సలకం చెరువు గ్రామంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తరిమెల గ్రామంలోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు పరిధిలో నమోదు చేసుకున్న అభ్యర్థులు శింగనమల ఎంపీడీఓ కార్యాలయం లో విద్య అర్హత సర్టిఫికెట్స్ మరియు ఆధార్ ,రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ, కుల ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తుదారులకు సంబంధించిన సర్టిఫికెట్లను ఆయా బ్యాంకు అధికారుల పర్యవేక్షణలో పరిశీలించినట్లు ఎంపీడీఓ భాస్కర్ రాయల్ తెలిపారు.

## ముగ్గురు పేకాటరాయుళ్ల అరెస్ట్

### – రూ. 5,600 నగదు,52 పేక ముక్కలు స్వాధీనం



తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి మండల పరిధిలోని సజ్జలదిన్నె గ్రామ శివారు ప్రాంతంలో పేకాట స్థావరంపై రూరల్ పోలీసులు బుధవారం దాడులు నిర్వహించారు. దాడుల్లో భాగంగా ముగ్గురు ని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ. 5,600 నగదు 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ శివగంగాధర్ రెడ్డి తెలిపారు.

# తాళం వేసిన ఇంట్లో చోరీ..

### – 50 గ్రాముల బంగారు నెక్లెస్, 250 గ్రాముల వెండి అపహరణ



అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఎంఎం పాల్యం గ్రామం ప్రభుత్వ హాస్పిటల్ సమీపాన మెయిన్ రోడ్ లో గల బోయ ఓబులప్పకు చెందిన ఇంట్లో దొంగలు పడి 50 గ్రాముల బంగారు నెక్లెస్, 250 గ్రాముల వెండి ఆభరణాలను దొంగలు అపహరించారు. పోలీసులు తెలిపిన కథనం మేరకు 17వ తేదీ సోమవారం రోజు ఇంటికి తాళం వేసుకొని కర్ణాటకలోని మధుగిరి తాలూకా దొడ్డేరి గ్రామంలోని జాతరకు కుటుంబీకులు వెళ్లారు. అప్పటికే నిఘా ఉంచిన గుర్తుతెలియని దుండగులు ఇంటి తాళం పగలగొట్టి లోపలికి చొరబడి బీరువాను పగలగొట్టి బీరువాలోని 50 గ్రాముల బంగారు నెక్లెస్ మరియు 250 గ్రాముల వెండి ఆభరణాలను దోచుకెళ్లారు. 19వ తేదీ బుధవారం ఇంటికి వచ్చి చూడగా తలుపులు తెరిచి ఉండడంతో లోపలికి వెళ్లి చూడగా బీరువాను తెరచి అందులోని దుస్తులను చిందరవందర చేసి బంగారు వెండి ఆభరణాలను దొంగలు ఎత్తుకెళ్లినట్లు కుటుంబీకులు గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులకు ఓబులప్ప భార్య ప్రేమలత పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు ఓబులప్ప ఇంటికి వెళ్లి బీరువాను పరిశీలించి,చోరీకి గురైన బంగారు నగల వివరాలను సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వీరేశ్ తెలిపారు.

## సూపర్ సిక్స్ హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం

### – ఎం.హెచ్. ఇనయతుల్లా విమర్శ



కదిరి, మేజర్ న్యూస్ : గత ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు టిడిపి ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలు అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైనట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎం.హెచ్ ఇనయతుల్లా విమర్శించారు. బుధవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్న సూపర్ సిక్స్ హామీలు ఏమయ్యాయి అంటూ ప్రశ్నించారు. . ఇచ్చిన హామీలను వెంటనే కూటమి ప్రభుత్వం అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో కదిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు



కదిరి రూరల్, మేజర్ న్యూస్ :కదిరి రూరల్ మండలం పరిధిలో బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు బుధవారం ఎంపీడీవో పోల్లప్ప ఆధ్వర్యంలో లబ్ధిదారులతో ముఖాముఖి ఇంటర్వ్యూ నిర్వహించడం జరిగింది. అర్హులైన లబ్ధిదారులకు బ్యాంకు ద్వారా సబ్సిడీ రుణాలు అందించడం జరుగుతుందని ఎంపీడీవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ మెయిన్ బ్రాంచ్ మేనేజర్, ఎస్బిఐ ఎడిబి మేనేజర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్, ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్, కెనరా బ్యాంక్ మేనేజర్ తో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఒంటరి వృద్ధురాలిపై దాడి..

### – బంగారు నగలు అపహరణ.



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : స్థానిక ఆస్పత్రి వెనుక ప్రాంతంలో మంగళవారం రాత్రి ఒంటరి వృద్ధురాలు లక్ష్మీదేవమ్మ పై ఓ దుండగుడు తలపై సుత్తితో కొట్టాడు. ఆమె స్పృహ తప్పి పడిపోవడంతో ఆమె చేతిలో ఉన్న బంగారు గాజులు, మెడలో ఉన్న నాలుగు తులాల బంగారు గొలుసు, ఆమె చేతిలో ఉన్న ఎనిమిది తులాల బంగారు గాజులు అగంతకుడు దోచుకెళ్లిపోయాడు. మంగళవారం రాత్రి అగంతకుడు వచ్చి ఇంటి తలుపు గట్టిగా కొట్టాడు. శబ్దం విని ఆమె తలుపు తెరిచింది. తెరిసిన తక్షణమే అగంతకుడు తాను చేతిలో ఉన్న సుత్తితో ఆమె తలపై బలంగా కొట్టాడు. విషయం కుటుంబ సభ్యులకు తెలియడంతో వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎస్సై మల్లికార్జునరెడ్డి, తన సిబ్బందితో కలిసి ఈ చోరీపై ప్రత్యేక నిఘా పెంచారు. వృద్ధురాలిని కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వరుస చోరీలతో మండల ప్రజలు బెంబేలెత్తుతున్నారు.

## మరుగుదొడ్ల నిర్మాణ పనులు ప్రారంభం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :మండలంలోని అల్లాపల్లి పంచాయతీ గౌనిపల్లి గ్రామ సమీపంలో శ్రీ సామ్రాజల కొండ అక్కమ్మ దేవతల ముఖద్వారం సమీపంలో పూజారి పెద్ద నారాయణ అభ్యర్థన మేరకు అల్లాపల్లి మాజీ సర్పంచ్ జి వెంకట ప్రసాద్ స్వామి ఆధ్వర్యంలో బుధవారం మరుగుదొడ్ల నిర్మాణ పనుల ప్రారంభానికి పూజలు నిర్వహించారు. భక్తులు ఆలయానికి పెద్ద ఎత్తున రావడం జరుగుతుందని భక్తుల సౌకర్యార్థం మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం జరుగుతోందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌడంపల్లి గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## సీఎం సాయిరాం రెడ్డి జ్ఞాపకార్థం నీటి కొళాయిల ఏర్పాటు



నంబుల పూలకుంట, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ కు సాయిరాం రెడ్డి జ్ఞాపకార్థం బుధవారం విద్యార్థులు చేతులు శుభ్రం చేసుకొనుటకు కుళాయిలు ఏర్పాటు చేసినట్లు సీఎం సాంబశివారెడ్డి దంపతులు తెలిపారు. పాఠశాలలో ఉన్న వందల సంఖ్యలో గ్రామీణ ప్రాంత నిరుపేద విద్యార్థులకు చేయూత అందించిన వ్యక్తులను ఎప్పటికీ మరవ రాదని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శిరీష, ఎంఈఓ– 2 సుబ్బారెడ్డి తెలిపారు. సీఎం సాయిరాం రెడ్డి వర్ధంతి సందర్భంగా బుధవారం రూ. లక్ష వెచ్చించి నిరుపేదలైన విద్యార్థులకు చేతులు శుభ్రం చేసే నీటి కుళాయిలు తల్లిదండ్రులైన మాజీ సర్పంచ్ సీఎం వెంకట రమణమ్మ, భర్త సీఎం సాంబశివారెడ్డి వారి కుమారుల జ్ఞాపకార్థం ఏర్పాటుచేసి పిల్లలకు వెసులుబాటు కల్పిం చారు.ఈ సందర్భంగా పాఠశాలలో దాతలు ఏర్పాటుచేసిన నీటి కొళాయి లను ఎస్సై వలి భాష ప్రారంభించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో అధికారులు మాట్లాడుతూ పాఠశాలలో మధ్యాహ్న భోజనం సమయంలో చేతులు శుభ్రం చేసుకునేందుకు విద్యార్థుల ఇబ్బంది పడేవారు. ప్రస్తుతం దాతలు ఏర్పాటు చేసిన నీటి కొళాయి లను పాడు చేయకుండా జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. అలాగే పాఠశాలకు సేవ చేసిన వారిని గుర్తుపెట్టుకోవాలని పలు విషయాలపై మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామాంజులు యాదవ్, రమణయ్య, మురళి, రమణ నాయక్, శివయ్య, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# థ్యాంక్యూ సునీత మేడం

**- నసనకోట ఎంజేపీ గురుకుల పాఠశాల అప్ గ్రేడ్‌పై విద్యార్థినుల ఆనందం**

**- ఎమ్మెల్యే పరిటాల సునీతకు మేము రుణపడి ఉంటాం - ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుంది : ఎమ్మెల్యే**



రామగిరి మేజర్ న్యూస్ థాంక్యూ సునీత మేడం అంటూ రామగిరి మండలం నసనకోట ఎంజేపీ గురుకుల పాఠశాల విద్యార్థినులు ఎమ్మెల్యే పరిటాల సునీతకు కృతజ్ఞతలు తెలిపారు. నసనకోట ఎంజేపీ పాఠశాలను జూనియర్ కళాశాలగా అప్ గ్రేడ్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఈనేపథ్యంలో ఎమ్మెల్యే సునీత పాఠశాలలో విద్యార్థినులు, సిబ్బందిని కలసి ఆనందాన్ని పంచుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వెనుకబడిన ఈ ప్రాంతంలో ఎంజేపి పాఠశాల రావడానికి, ఆ తర్వాత ఇదే పాఠశాలను జూనియర్ కళాశాల వరకు అప్ గ్రేడ్ చేయడానికి ఎమ్మెల్యే సునీత ఎంతో కృషి చేశారని.. విద్యార్థినులు, ఉపాధ్యాయులు అన్నారు. ఇంతగా పేద విద్యార్థులకు ఉపయోగపడేలా చేసిన ఎమ్మెల్యే సునీతకు ఎప్పటికీ రుణపడి ఉంటామని అన్నారు. మరోవైపు ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రామగిరి ప్రాంతంలో గతంలో చాలా మంది బాలికలు చదువుకునే వారు కాదని.. అందుకే ఇక్కడ ఎంజేపి పాఠశాల వచ్చేలా చేశామన్నారు. పది తర్వాత ఇంటర్ చదివే అవకాశం లేకపోవడంతో చాలా మంది చదువు ఆపేస్తున్న విషయాన్ని గమనించామన్నారు. అందుకే ఇక్కడే ఇంటర్ వరకు ఉంటే ఎంతో మంది పిల్లలు చదువుకునే అవకాశం ఉందని.. అందుకే దీనిపై కూటమి ప్రభుత్వం వచ్చాక అన్ని రకాలుగా ప్రయత్నించామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, బీసీ సంక్షేమశాఖా మంత్రి సవిత దృష్టికి తీసుకెళ్లామన్నారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి జూనియర్ కళాశాలకు అప్ గ్రేడ్ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రాంత ప్రజలు ముఖ్యమంత్రి సహకారాన్ని ఎప్పటికీ మరువలేమ న్నారు... ఈ కార్యక్రమానికి డిఎస్పి హేమంత్ కుమార్ ఎస్సై సుధాకర్ యాదవ్ నసన కోట ప్రిన్సిపల్ అమీనా బేగం టిడిపి సీనియర్ నాయకులు నాయకుడు రామ్మూర్తి నాయుడు మండల కన్వీనర్ సుధాకర్ టిడిపి ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది మారుతి పసాద్ టిడిపి నాయకులు గంగంపల్లి గంగాధర్ మహాత్మ జ్యోతిరావు పూలే విద్యా కమిటీ చైర్మన్ సుగుణ నరసింహులుపాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి విగ్రహ ప్రతిష్టాపన



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలోని కొట్నూరులో బుధవారం ఘనంగా శ్రీ రాజ్యలక్ష్మి సమేత శ్రీ నరసింహ స్వామి ప్రతిష్ట కార్యక్రమం దేవస్థాన అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా గత రెండు రోజుల నుండి పూజా కార్యక్రమాలు గోపూజ గంగా భగీరథ, గణపతి పూజ వరుణ వాస్తు హెూమాలు, కలశ ప్రతిష్టాపన నవగ్రహ హెూమము, ధ్వజస్తంభ ప్రతిష్ట వాస్తు హెూమము నిర్వహించారు. అదేవిధంగా బుధవారం స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం కమిటీ సభ్యులు గ్రామస్తుల అధ్యక్షతన కన్నుల పండుగ గా రాజ్యలక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి ప్రతిష్ట అనంతరం మహా మంగళ హారతితో స్వామి వారి దివ్య దర్శనం గావించి భక్తాదుల కు తీర్థప్రసాదాలు అన్న వితరణ చేశారు. ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ డి ఇ రమేష్ కుమార్, టిడిపి జిల్లా అధ్యక్షులు కొల్ల కుంట అంజనప్ప, ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తాదులు వేలాది సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.



## కస్తూర్బా గాంధీ విద్యార్థులకు వాటర్ ఫిల్టర్ ట్యాంక్ పంపిణీ



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యార్థులకు బుధవారం రోజు విద్యార్థి తల్లిదండ్రులు మరియు పాఠశాల కమిటీ సభ్యులు తరపున వాటర్ ఫిల్టర్ ట్యాంకును స్కూల్ యాజమాన్యం కు అందజేశారు. ఈ సందర్భంగా స్కూల్ ఎస్ఓ సునిత మాట్లాడుతూ విద్యార్థులు జబ్బుల బారిన పడకుండా ముందు జాగ్రత్త చర్యగా విద్యార్థి తల్లిదండ్రులు కమిటీ మీటింగ్ లో తెలియజేయడం వల్ల వెంటనే స్పందించిన విద్యార్థి తల్లిదండ్రులు వాటర్ ఫిల్టర్ ట్యాంకును అందజేయడం చాలా సంతోషంగా ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్స్, విద్యార్థి తల్లిదండ్రులు, విద్యార్థులు, స్కూల్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి



## సైబర్ నేరాలు నిరోధించాలంటే అప్రమత్తత ముఖ్యం

**- అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి**

**- "సైబర్ సురక్ష"పై అవగాహన సదస్సు**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాలు అధికంగా చోటు చేసుకుంటున్న తరుణంలో జిల్లా ప్రజలు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకోకుండా అవగాహన తీసుకురావాలనే సంకల్పంతో జిల్లా ఎస్పీ పి.జగదీష్ "సైబర్ సురక్ష" (మన భద్రత- మన బాధ్యత) కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. నిరక్షరాస్యుల నుండీ ఉన్నత చదువులు చదివిన వారి వరకు సైబర్ నేరాల పట్ల అవగాహన చేయడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యం. 3 డిజిటల్ వాహనాలను రంగంలోకి దింపి సైబర్ నేరాలు నిరోధించడానికి తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై విద్యార్థులు, ఉద్యోగులు... ఇలా అన్ని వర్గాల ప్రజల్లో చైతన్యం తెస్తున్నారు. అంతేకాకుండా జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధుల్లో టాంటాం ఆటోలను తిప్పి ఆడియో ద్వారా అవగాహన చేస్తున్నారు. ఈనేపథ్యంలో రిటైర్డ్ ఉద్యోగులలో కూడా సైబర్ నేరాల పట్ల అవగాహన చేయడం ముఖ్యమని భావించి ఎస్పీ ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రిటైర్డ్ ఉద్యోగులు కావడం వల్ల అకౌంట్లలో తప్పనిసరిగా డబ్బు ఉంటుందని గుర్తించి సైబర్ నేరగాళ్లు టార్గెట్ చేసే అవకాశముంటుందని గుర్తుంచుకోవాలి. అపరిచితుల కాల్స్ కు మరియు మెయిల్స్, మెసేజీలకు స్పందించకండి. ఈ సమావేశంలో స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్, రిటైర్డ్ బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల సంఘం మరియు రిటైర్డ్ పోలీస్ అధికారుల సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూఏ వీసీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్ఆర్ఐ విద్యాసంస్థల చైర్మన్

**- పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన చైర్మన్ వెన్నపూస విశ్వనాథ్ రెడ్డి**



అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం రెగ్యులర్ ఉపకులపతిగా నియమితులైన ఆచార్య హెచ్ సుదర్శన్ రావును ఎన్నారై విద్యాసంస్థల చైర్మన్ వెన్నపూస విశ్వనాథ్ రెడ్డి, ఎండి వెన్నపూస చంటి రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందజేసి, శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ వెన్నపూస విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ... ఎంతో అనుభవం కలిగిన ఆచార్యులైన హెచ్. సుదర్శన్ రావు నాయకత్వంలో జేఎన్టీయూఏ కీర్తి ప్రతిష్టలు మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తారని పేర్కొన్నారు. అనంతరం ఉపకులపతి సుదర్శన్ రావు మాట్లాడుతూ... ఎన్ఆర్ఐ ఇంటర్నేషనల్ జూనియర్ కాలేజ్ ను అనంతపురంలో స్థాపించడం ద్వారా అంతర్జాతీయ స్థాయి విద్యా ప్రమాణాలను ఇక్కడికి తీసుకు రావడం శుభ పరిణామం అని.. ఎన్నారై విద్యాసంస్థలకు ఆల్ ది బెస్ట్ తెలియజేశారు. కార్యక్రమంలో అకౌంటెంట్ వెంకటేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : చత్రపతి శివాజీ మహారాజు జయంతి ఉత్సవాలు చత్రపతి శివాజీ సేవా ట్రస్ట్ అధ్యక్షులు కేవీ చలపతి ఆధ్వర్యంలో పట్టణంలోని వారి స్వగృహం నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సనాతన ధర్మం కోసం అహర్నిశలు పోరాడి ముష్కరులను దక్షిణా పతం వెట్కపు కన్నెత్తి చూడడానికి కూడా భయపడేలా చేశారని అటువంటి మహనీయుడిని నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో యోగశంకర్, రిటైర్డ్ ఎమ్మార్వో శివన్న, ఆర్టీసీ పిఆర్ఓ జగదీష్, సిరికల్చరల్ నందకుమార్, హెల్త్ డిపార్ట్మెంట్ ముని రంగన్న, వెంకటేశులు, విశ్వహిందూ పరిషత్ నగర అధ్యక్షులు మాధవ్, శ్రీరామ్ చిట్స్ రామకృష్ణ, దేవాంగం శంకరప్ప, పాల్గొన్నారు.

# అభివృద్ధికి బాటలు వేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

-అభివృద్ధి చేస్తున్న ఈ ప్రభుత్వానికి మేధావుల మద్దతు కావాలి
-ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పరిటాల శ్రీరామ్
-గుంటూరు ప్రాంతంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం



**ధర్మవరం మేజర్ న్యూస్:** రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్న ఈ ప్రభుత్వానికి మేధావుల సహకారం కూడా కావాలని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. గుంటూరు %-% కృష్ణా జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఆయన గుంటూరు ప్రాంతంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఎన్డీఏ తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ తరుఫున ప్రచారం చేశారు. గుంటూరు నగరంలో సంగడిగుంట విద్యుత్ శాఖ ఎస్.ఈ కార్యాలయం, నల్లచెరువు విద్యుత్ శాఖ ఈ.ఈ.డివిజన్ కార్యాలయంలో, మహావీర్ విద్యాసంస్థలు, బ్రాడీపేటలోని బాలకుటీర్ విద్యాలయంలో ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, స్థానిక ఎమ్మెల్యేలు నజీర్ అహమ్మద్, గల్లా మాధవి తదితర నాయకులతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సాయంత్రం తెనాలిలో ఎమ్మెల్సీ అభ్యర్థితోపాటు స్థానిక ఎమ్మెల్యే, మంత్రి నాదెండ్ల మనోహర్ తో కలిసి ఒ?క ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో సమావేశం నిర్వహించారు. టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులతో పాటు పట్టభద్రులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, పట్టభద్రులు, యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయాలన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఎన్డీయే ప్రభుత్వం చేస్తున్న కృషిని గుర్తించి, అలాంటి నాయకత్వానికి మద్దతుగా నిలవాలన్నారు. ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ఉన్నత విద్యావంతునిగా మనకు సపరిచితుడని, ఆయన ప్రజా సేవలో, నిజాయతీగా నమ్మిన సిద్ధాంతం కోసం పని చేసే వ్యక్తి అని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి, ఎలాంటి అవినీతి మచ్చ లేని నాయకుడన్నారు. విద్యా సంస్థల ద్వారా యువతకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, వ్యాపార సంస్థల అధినేతగా ఎంతోమంది యువతకు ఉపాధి కల్పించిన రాజకీయవేత్త అన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యల సాధనలో నిత్యం తోడుగా ఉండే నాయకుడన్నారు. అంతే కాకుండా గత అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తులో భాగంగా తెనాలిలో నాదెండ్ల మనోహార్ కు టికెట్ ఇస్తే.. ఎంతో కష్టపడి గెలిపించారన్నారు. అలాంటి వ్యక్తిని చట్టసభలకు పంపేందుకు మళ్లీ అవకాశం వచ్చిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో ఉద్యోగుల వేతనాలు, వారికి అందాల్సిన బెనిఫిట్స్ సరిగా అందక ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. కూటమి వచ్చాకే ఉద్యోగులకు ఒకటవ తేది వేతనాలు అందుతున్నాయని.. ఉద్యోగులు స్వేచ్ఛగా పని చేస్తున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మీ సహకారం ప్రభుత్వానికి మరింత అవసరమని.. రాజేంద్ర ప్రసాద్ కు ఓటు వేసి ఈ ప్రభుత్వానికి మీ మద్దతు తెలిపాలని శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు...

# ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా నలుగురు ఏకగ్రీవం

-ఆ నలుగురూ సత్య సాయి జిల్లా వాసులే!!






ఏపీయూడబ్ల్యూజే

**ధర్మవరం మేజర్ న్యూస్:** జాతీయ స్థాయిలోనే కాకుండా రాష్ట్రంలో అతిపెద్ద యూనియన్ గా కొనసాగుతున్న ఏపీయూడబ్ల్యూజే రాష్ట్రస్థాయి కౌన్సిల్ సభ్యులుగా శ్రీ సత్య సాయి జిల్లా నుంచి నలుగురికి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఐజ యు జాతీయ కార్యదర్శి ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఎన్నికల అధికారి సోమసుందర్ బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సీనియర్ పాత్రికేయులు జీవి నారాయణ (ధర్మవరం) కే. మురళీకృష్ణ (పుట్టపర్తి) జే.ప్రకాష్ (హిందూపురం) సి. శ్రీనివాస్ రెడ్డి (కదిరి) ఈ పదవిలో రెండేళ్ల పాటు అంటే 2025 నుంచి 2027 వరకు కొనసాగుతారు. వీరు ఎన్నికకు సత్యసాయి జిల్లా నుంచి కౌన్సిల్ సభ్యులుగా జనవరి 7వ తేదీన నామినేషన్లు దాఖలు చేసి పోటీలో నిలిచారు. అయితే వీరికి ఎవరు పోటీ లేకపోవడంతో స్టేట్ కౌన్సిల్ సభ్యుల జాబితాను ఫిబ్రవరి ఫిబ్రవరి ఒకటో తేదీన రాష్ట్ర ఎన్నికల అధికారికి అందాయి. రాష్ట్రవ్యాప్తంగా వంద మంది కౌన్సిల్ సభ్యులకు ఎన్నిక జరగాల్సి ఉండగా 88 మంది నుంచి నామినేషన్లుగా దాఖలయ్యాయి. ఇందులో జనవరి 3న శృతిని చేయగా నలుగురి నామినేషన్లు రిజెక్టుగా 84 మంది నామినేషన్లు సరైనవిగా గుర్తించారు. వీరందరికీ పోటీలు ఎవరూ లేకపోవడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర ఎన్నికల అధికారి సుందర్ బుధవారం అధికారికంగా ప్రకటించారు. తమను ఏకగ్రీవంగా ఎన్నికయ్యాల సహకరించిన ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హైవి సుబ్బారావు చందు జనార్ధన్ సత్యసాయి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చింతకాయల పుల్లయ్య డి బాబులకు నూతనంగా ఎన్నికైన రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జీవి నారాయణ మురళీకృష్ణ ప్రకాష్ శ్రీనివాస్ రెడ్డిలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ పట్ల ఎంతో నమ్మకంతో కౌన్సిల్ సభ్యులుగా అవకాశం కల్పించిన యూనియన్ లోని ప్రతి సభ్యునికి పేరుపేరునా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఏపీయూడబ్ల్యూజే అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

# ఉలవ పంటకు నిప్పు... రూ.2లక్షలు ఆస్తి నష్టం



గోరంట్ల, మేజర్ న్యూస్ : ఆరుగాలం శ్రమించి కష్టపడి సాగుచేసి ఉలవ పంటకి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో పూర్తిగా కాలిపోయి రైతులకు తీరని నష్టం వాటిలిన సంఘటన గోరంట్ల మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని అగ్ని ప్రమాదంతో చేతికొచ్చిన 9ఎకరాల ఉలవ పంట మరియు నూర్పిడికి ఏర్పాటు చేసిన గడ్డివాములో కాలి బూడిదయ్యాయి. ఈ సంఘటన గోరంట్ల మండల పరిధిలోని బూదిలి పంచాయితీ రామన్నపల్లి గ్రామ సమీపంలో బుధవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో చోటుచేసుకుంది, గ్రామానికి చెందిన రైతు నారాయణప్ప కు చెందిన 9 ఎకరాల ఉలవ పంట కోతకు వచ్చింది. అలాగే నూర్పిడికి ఏర్పాటు చేసిన గడ్డి వామిలో ఉలవ పంటకు గుర్తు తెలియని వ్యక్తులు పెట్టారు, ఈ విషయం తెలుసుకున్న, గ్రామస్తులు మంటలు ఆర్పడానికి తీవ్రంగా ప్రయత్నించిన ఫలితం లేకుండా పోయింది. పుట్టపర్తి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. హుటా ఉటున అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని, పెద్ద ఎత్తున చెలరేగిన మంటలను పూర్తిగా ఆర్పేశారు. దీంతో బాధిత రైతులకు లక్షల్లో పంట నష్టం వాటిల్లినట్టు బాధితులు వాపోయారు. ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక ఏడిఎఫ్ఓ నాగరాజు నాయక్, ఎల్ఎఫ్ లు దేవకుమార్, వెంకటరెడ్డి, కృష్ణమూర్తి, హెూమ్ గార్డ్ హరిప్రియ ఫైర్ మాన్ సోమేశ్వర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు స్వయం ఉపాధి రుణాలకు ఇంటర్వ్యూలు

**ధర్మవరం మేజర్ న్యూస్:** స్థానిక మున్సిపల్ కార్యాలయంలో స్వయం ఉ పాధి రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బిసి, ఈ బీసీ, కమ్మ, రెడ్డి, బ్రాహ్మణ, వైశ్య, మేధర, కుమ్మర తదితర కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇచ్చేందుకు ప్రభుత్వం ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది. గురువారం ఉదయం 10గంటలకు 1వ వార్డునుంచి20వవార్డు దరఖాసు దారులకు, మద్యాహ్నం 3గంటలకు 21 నుంచి 40వ వార్డు దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు. కావున ఇంటర్వ్యూలకు వచ్చే దరఖాస్తుదారులు ఆధార్ కార్డు, సర్టిఫికెట్లు, రేషన్కార్డు, డేట్ ఆఫ్బర్త్ సర్టిఫికెట్, పాస్పోర్ట్ సైజు పోటో, బ్యాంకుఖాతా పుస్తకం ఒరిజినల్ డాక్యుమెంట్స్ తీసుకుని హాజరు కావాలన్నారు

## శివరాత్రి సందర్భంగా పంచరత్నములు ఉచిత నాటక ప్రదర్శన

**చెన్నేకొత్తపల్లి, మేజర్ న్యూస్** మండలంలోని కనుముక్కల పంచాయతీ చిన్నపరెడ్డిపల్లి గ్రామ పరిసరాల్లో వెలసిన పురాతన ఆలయం అయినటువంటి కోటకొండరాయుడు ఆలయంలో గత 25 సంవత్సరాల తర్వాత పప్పురాతి ఉమా మహేశ్వర్ ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీన శివరాత్రిని పురస్కరించుకొని పంచరత్నములు ఉచిత నాటక ప్రదర్శనను సైతం ఏర్పాటు చేశారు. ఇందుకు కనుముక్కల పంచాయతీ గ్రామస్తులు అందరి సమక్షంలో కోటకొండరాయుడి ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారని. పప్పురాతి మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## కేంద్ర బడ్జెట్ పై నేడు సిపిఎం నిరసన

- పార్టీ మండల కార్యదర్శిగా రంగప్ప ఎన్నిక



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక సిపిఎం కార్యాలయంలో బుధవారం కొండా వెంకటేష్ అధ్యక్షతన సిపిఎం నూతన మండల కార్యదర్శి వడ్డే రంగప్ప ఎన్నిక చేసుకున్నారు వారు మాట్లాడుతూ పార్టీ జిల్లా కమిటీ పిలుపుమేరకు గురువారం నిరసన వ్యక్తం చేయడం జరుగుతుందని కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ వల్ల రాష్ట్రం తో పాటు జిల్లాకు కూడా మోసం జరిగిందని పెద్దలకు రాయితీలు పేదలకు అప్పులు అన్న చందనంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉన్నాయని ఉపాధి హామీ పథకం పని దినాలు, కూలి రేట్లు పెంచాలి ఆహార సబ్సిడీ లో వ్యవసాయ నిధులు పెంచాలి, తదితర ప్రజా శ్రేయస్సు కొరకు రేపు నిరసన తెలియజేయడం జరుగుతుందనీ ఈ నిరసన కార్యక్రమంలో ప్రజలు కూడా పెద్ద ఎత్తున పాల్గొనాలని పేర్కొన్నారు. గత రెండు రోజులు క్రితం నిర్వహించిన సమావేశంలో సిపిఎం పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు సమక్షంలో స్థానిక పార్టీ శాఖలో జరిగిన సభ్యుల సమావేశంలో సభ్యుల ఏకాభిప్రాయం మేరకు నన్ను ఏకగ్రీవంగా మండల పార్టీ కార్యదర్శిగా ఎంపిక చేసినందుకు రాష్ట్ర, జిల్లా నాయకులతోపాటు, స్థానిక పార్టీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ నా మీద పెట్టుకున్న విశ్వాసం మేరకు రాబోవు కాలంలో పార్టీ విస్తరణ పెంచడానికి మండలంలోని చేనేత కార్మికులు, ఉపాధి కూలీలు, భవన నిర్మాణ కార్మికులు, రైతాంగ సమస్యల పరిష్కారం మీద శక్తి వంచన కృషి చేస్తానని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు హనుమయ్య, కొండా వెంకటేష్, మాబు, రామకృష్ణప్ప, నాగభూషణ, నాగరాజు, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## శివ స్వాములకు అన్నదానం చేసిన మాజీ సర్పంచ్ డిసి ఈశ్వరయ్య



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శివానగర్ కాలనీలో వెలసిన అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంగణంలో శివ స్వాములకు మాజీ సర్పంచ్ డి సి ఈశ్వరయ్య అన్నదాన కార్యక్రమం బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డి.సి ఈశ్వరయ్య మాజీ సర్పంచ్, డి.సి రత్నమ్మ మాజీ సర్పంచ్, కుమారులు, డి.సి మంజునాథ్, డి.సి సౌజన్య, డి.సి లోకేష్, డి.సి లిఖిత హాజరై శివ స్వాములకు భోజనం వడ్డించారు. వారు మాట్లాడుతూ శివ స్వాములకు అన్నదానం చేయడం తమకు ఎంతో సంతోషదాయకమని తెలియజేశారు. శివ స్వాముల మాట్లాడుతూ వారికి వారి కుటుంబ సభ్యులకు శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి ఆశీర్వాదం ఎల్లవేళలా ఉండాలని ఆ కుటుంబాలను చల్లగా చూడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు పోలేపల్లి హనుమంతు, పామిశెట్టి సురేంద్ర, వెంకటరెడ్డి, శివ మాల ధరించిన స్వాములు పాల్గొన్నారు.

### విద్యార్థి మరణానికి కారణమైన

# విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోవాలి

**- పిడిఎస్యు ప్రసాద్, ఎస్సార్ జూనియర్ కళాశాల శ్రీకాంత్**




**కనేకల్లు, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో ఎస్సార్ కాలేజీలో విద్యార్థి మృతి పట్ల సమగ్ర విచారణ చేపట్టి కాలేజీ పై చర్యలు చేపట్టాలని పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం నిరసన అనంతరం పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ మాట్లాడుతూ ఫీజులు వసూలు చేసే దాని మీద ఉన్న శ్రద్ధ విద్యార్థులను బాధ్యతతో చూసుకోవాల్సిన పని లేదా అని ప్రశ్నించారు. అనంతపురం జిల్లాలో నలుగురు విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్న ఆర్ఐఓ తీరు మాత్రం కార్పొరేట్ విద్యాసంస్థలకు వత్తాసు పలకడం ఏమిటన్నారు కార్పొరేట్ జూనియర్ కళాశాలలోనే విద్యార్థులు చనిపోతున్న ఆర్ ఐ ఓ దీనిపైన చర్యలు ఎందుకు తీసుకోకుండా ఉండడంలో నిర్లక్ష్యం చేయడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. అనంతపురం నగరం లో గత ఆరు నెలలు నుండి జిల్లా పరిధిలో నలుగురు విద్యార్థులు చనిపోయిన పట్టించుకోని జిల్లా విద్యాశాఖ అధికారులు మరియు ఆర్.ఐ.ఓ ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి స్పందించండి అన్నారు. చదువుల పేరుతో విద్యార్థులను మానసికంగా వేదిస్తున్న ప్రయివేట్, కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలు, విద్యార్థి తల్లీ, దండ్రుల నుండి స్కూల్ పీజు, బుక్స్, అధిక పీజులు, స్పెషల్ పీజు, వేలకు వేలకు పీజులు విద్యార్థులు తల్లిదండ్రులను నుండి పీజులు వసూలు చేస్తున్నారు. ప్రయివేట్, కార్పొరేట్ కళాశాలపై చర్యలు తీసుకోండి, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో పీడీ ఎస్ యూ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ కణేకల్ మండలం అధ్యక్షులు మహీంద్రా, కార్యదర్శి బాబా పక్రుద్దీన్, శర్మస్, ఆనంద్ రాజు, పవన్, సుబ్బు, ఏకాంత్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంగనవాడి కార్యకర్తలకు శిక్షణ తరగతులు



**రొద్దం, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి అంగన్వాడీ కార్యకర్తల శిక్షణ కార్యక్రమాన్ని సిడిపిఓ శాంతిలక్ష్మి, ఎంఈఓ భాస్కర్ పర్యవేక్షించారు. అంగన్వాడి కార్యకర్తలు మెరుగైన పూర్వ ప్రాథమిక విద్యను అందించడానికి ఎంతో ఉపయోగపడుతుందని ప్రతి అంగన్వాడీ కార్యకర్త ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని విద్య నైపుణ్యాలను నేర్చుకోవాలని విద్యాధికారి సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమం 25వ తేదీ వరకు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాతమ్మ, అనురాధ, హెచ్ఎం శివయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, గోకుల్, పాల్గొన్నారు.

### వైయస్ జగన్మోహన్ రెడ్డికి భద్రత కల్పించడంలో

# కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదు

**-వైయస్సార్సీపి యూత్ వింగ్ అధ్యక్షుడు అబ్దుల్ భాసిద్**



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో మిర్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతులకు అండగా గుంటూరు మిర్చి యార్డ్ కు జగన్ అన్న పేరుతో ఛలో గుంటూరు కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి హాజరై మిర్చి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం కనీస గిట్టుబాటు ధర కల్పించ కుండా రైతులకు అన్యాయం చేస్తుంది రాష్ట్ర ప్రభుత్వానికి జగన్మోహన్ రెడ్డి ప్రశ్నించారు. రైతులకు అండగా నిలబడిన విషయం అందరికీ తెలిసిందే.అయితే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గుంటూరు మిర్చి యార్డ్ కు వస్తున్నారు అని తెలిసిన జెడ్ం క్యాట్ గిరి భద్రతా వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఉన్న విషయం తెలిసిన కూటమి ప్రభుత్వం కనీసం పోలీసులతో భద్రత కల్పించలేక పోవటం చాలా సిగ్గు చేటు.గుంటూరు మిర్చి యార్డ్ కు వైయస్ జగన్మోహన్ రెడ్డి వస్తున్నారని లక్షలాది మంది ప్రజలు గుంటూరు మిర్చి యార్డ్ కు వస్తే భద్రతా కల్పించల్సిన ముఖ్యమంత్రి చంద్రబాబు, హెూంమంత్రి అనిత ప్రతిపక్షా నాయకుడు జగన్మోహన్ రెడ్డి పట్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం చాలా దారుణం. మా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఈ రోజు గుంటూరు మిర్చి యార్డ్ లో రక్షణ కవచంగా నిలబడి రక్షణ కల్పించారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు లేకపోతే మా నాయకుడికి ఏదైనా జరగరనిది జరిగి ఉంటే దానికి ఎవరు భాద్యత తీసుకుంటారు.భద్రత కల్పించడంలో మరీ ఇంత నిర్లక్ష్యమా నారా చంద్రబాబు నాయుడు : ఒక్క మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే భద్రతా కల్పించలేని రాష్ట్ర ప్రభుత్వం ఇంక ప్రజలకు, మహిళలకు విద్యార్థిని, విద్యార్థులకు, యువతి, యువకులకు ఏవిధంగా రక్షణ కల్పిస్తుంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి పోలిసు వ్యవస్థలో భద్రతా లోపం ఏర్పడింది. ప్రజలకు ప్రతిపక్షాల నాయకులకు భద్రతా కల్పించకుండ, కేవలం కూటమి నాయకులకు భద్రతా కల్పించటం కోసం మాత్రమే పోలిసు వ్యవస్థ పనిచేస్తుంది అని చెప్పకనే అర్థం అవుతుంది. ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరిష్ కుమార్ గుప్త, నిర్లక్ష్యం విడి వైయస్ జగన్మోహన్ రెడ్డికి భద్రతా కల్పించాలని కోరుతున్నామన్నారు.

## ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌కు తాళాలు

**-బెల్టు షాపులు, నాటు సారాతో పల్లెలు విలవిల**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పోలీసుల నిర్లక్ష్యం వలన మండల వ్యాప్తంగా పల్లెలో ఎటు చూసినా నాటు సారా బెల్ల షాపులు విచ్చలవిడిగా గొడుగుల వీడి నరికట్టాల్సిన అధికా రులు నిద్రమత్తులో ఉన్నారని ఆ గ్రామ ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. కనేకల్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కి బుధవారం మధ్యాహ్నం తాళాలు వేశారు. అటుపోతున్నవారు చూసి అవాక్కయ్యారు. ఇదే విషయాన్ని ఉమాబాయిని వివరణ అడగగా కనేకల్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ను సిబ్బంది కొరత ఉందని ముగ్గురు తోనే డ్యూటీ చేస్తున్నామని పై అధికారులకు చెప్పిన పట్టించుకునే నాధుడే లేరని జిల్లా అధికారులకు చెప్పిన ఫలితం లేదన్నారు. సిబ్బంది తక్కువ ఉండడంతో స్టేషన్కు తాళాలు వేసి డ్యూటీ చేయవలసి వచ్చిందని అన్నారు.

# విద్యార్థి మరణానికి కారణమైన ఎస్సార్ విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోవాలి

**ఎస్సార్ జూనియర్ కళాశాల శ్రీకాంత్ విద్యార్థి మృతి పైన సమగ్ర విచారణ జరిపించాలి**

**ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ ఏఐఎస్బి బీసీ ఎస్సీ ఎస్టీ విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో ఆర్ ఐ ఓ కార్యాలయం వద్ద ధర్నా**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** అనంతపురం నగర శివారు ప్రాంతంలో మొన్నటి రోజున ఎస్సార్ జూనియర్ కళాశాల బాయ్స్ క్యాంపస్ లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న శ్రీకాంత్ అనే విద్యార్థి హాస్టల్లో నుంచి బయటకు వెళ్లి పక్కనే ఉన్న తోటలో చెట్టుకు ఉరి వేసుకొని మరణించడం జరిగింది. ఈ మృతి పైన సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ ఏఐఎస్బి బీసీ ఎస్సీ ఎస్టీ విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో ఆర్ ఐ ఓ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్ ఏఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి పృథ్వి, బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంతరాయుడు మాట్లాడుతూ.. జిల్లాలో కార్పొరేట్ విద్యాసంస్థలలో వరుసగా విద్యార్థుల ఆత్మహత్యలు జరుగుతున్నప్పటికీ జిల్లా ఆర్ ఐ ఓ విద్యాసంస్థల పైన ఏమి చర్యలు తీసుకున్నారు అని ప్రశ్నించారు. ఎస్సార్ విద్యాసంస్థలలో శ్రీకాంత్ అనే విద్యార్థి హాస్టల్లో నుంచి బయటకు వెళ్లి చెట్టుకు ఉరి వేసుకున్నాడు అంటే విద్యాసంస్థల యాజమాన్యాలు ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో అర్థమవుతుందన్నారు. ఫీజులు వసూలు చేసే దాని మీద ఉన్న శ్రద్ధ విద్యార్థులను బాధ్యతతో చూసుకోవాల్సిన బాధ్యత విద్యాసంస్థల యాజమాన్యం పైన లేదా అని ప్రశ్నించారు. తక్షణమే ఎస్సార్ విద్యాసంస్థల యాజమాన్యాల పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కళాశాల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లా ఆర్ఐఓ స్పందించి జిల్లాలో వరసగా నలుగురు విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్న ఇంతవరకు ఏ ఒక్క కార్పొరేట్ విద్యా సంస్థల పైన ఎందుకు చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. ఆర్.ఐ ఓ బాధ్యత విద్యాసంస్థలలో ఏమి జరిగింది విద్యార్థులు ఎందుకు చనిపోయారు అని ఒక కమిటీతో విచారణ జరిపి ఆ నివేదికను పోలీసులకు రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయాలి కానీ జిల్లా ఆర్ ఐ ఓ కళాశాలలో వెళ్లి విచారణ జరిపి ఆ రిపోర్టును పంపకుండా, పోలీస్ వారు ఎఫ్ఐఆర్ కాపీ ఇచ్చిన విధంగా రిపోర్ట్ ఇంటర్మీడియట్ బోర్డుకు పంపడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. పోలీసు వారు విద్యార్థుల తల్లిదండ్రులు ఏ కంప్లైంట్ అయితే ఇచ్చి ఉంటారో దానిపైన ఎఫ్ఐఆర్ కడుగుతారు కానీ ఆర్ ఐ ఓ ఆ విద్యాసంస్థలలో ఏం జరిగింది విద్యార్థి ఎందుకు చనిపోయారు. అని తెలుసుకొని సహచార విద్యార్థులు ఇచ్చిన రిపోర్ట్లు పోలీస్ వారికి కూడా అందజేయాల్సిన బాధ్యత ఆర్ ఐ ఓ ది, కానీ ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు ఊడిగం చేసే పద్ధతుల్లో ఆర్ఐఓ వ్యవహరిస్తున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి ఆర్ఐఓ ని తక్షణమే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రతిరోజు కూడా ఆందోళన కార్యక్రమాలు ఆర్ఐఓ ని సస్పెండ్ చేసే అంతవరకు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర నాయకులు వంశీ చందు మంజు ఉమా మహేష్ నాని సమీర్ పవన్ సాయి కార్తీక్ యశ్వంత్ ఎస్ఎఫ్ఐ నాయకులు గిరి భీమేష్ సాయి తదితరులు పాల్గొన్నారు.



# 21న బొమ్మనహాళ్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

## – అధికారుల నిర్లక్ష్యంతోనే నిండు ప్రాణం బలి

## – బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు ఆగ్రహం



రాయదుర్గం, మేజర్ న్యూస్: భూతగాదా విషయమై ఒక వక్తి హత్యకు గురయ్యాడు. ఆ స్థలాన్ని సర్వే చేసి న్యాయం చేయాల్సిన రెవెన్యూ, సర్వే అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. 21వ తేదీన సర్వే చేస్తామని చెప్పి ఇప్పుడేమో లాయర్ నోటీస్ పేరుతో కాలయాపన చేయడానికి రెవెన్యూ అధికారులు సన్నద్ధం కావడం వారి నిర్లక్ష్యానికి దర్పం పడుతోంది. సమస్య పరిష్కరించాలంటే మరొక ప్రాణం బలికావాలా? అంటూ బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు రెవెన్యూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. బొమ్మనహాళ్ మండలం చంద్రగిరి గ్రామంలో గతేడాది నవంబర్ 17వ తేదీన రాత్రి 8.45 గంటలకు క్రిష్ణమూర్తి అనే వ్యక్తి హత్యకు గురైన విషయం విదితమే. ఈ హత్యకు కారణం 53 సెంట్ల భూమి. ఈ స్థల విషయంలో రెవెన్యూ అధికారులు సరైన సమయంలో స్పందించి, సర్వే చేసి సమస్య పరిష్కరించకుండా నిర్లక్ష్యం ప్రదర్శించడంతోనే ఈ హత్య జరిగింది. ఇప్పటికైనా ఈ సమస్యను పరిష్కరించాలని బొమ్మనహాళ్ తహసీల్దార్ ను కలిసి అడిగితే, 21వ తేదీన సర్వే చేస్తామని హామీ ఇచ్చారు. అయితే బుధవారం పోన్ చేసి, లాయర్ నోటీస్ పంపారు, సర్వేను వాయిదా వేస్తున్నాం అంటూ నిర్లక్ష్య సమాధానం చెబుతున్నారని అగ్రహించారు. లాయర్ నోటీసుకు సర్వేను ఎలా వాయిదా వేస్తారంటూ ఆయన ప్రశ్నించారు. మరొక హత్య జరిగే వరకు ఈ అధికారులు స్పందించరా అంటూ మండిపడ్డారు. 21వ తేదీన సర్వే చేయకపోతే తహసీల్దార్ కార్యాలయం ముందు పెద్దఎత్తున ధర్నా చేస్తామని ఆయన హెచ్చరించారు.

# భూకబ్జాదారులుగా చిత్రీకరించడం అన్యాయం...

## – నాయకులు హనుమంతు, నీలకంత, బండారు కుళ్లాయప్ప



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నగరంలోని నిర్మలానంద నగర్‌లో వంక పోరంబోకు భూమిలో గుడిసెలు వేసుకున్న పేదలను భూకబ్జాదారులుగా రెవెన్యూ అధికారులు, పోలీసులు చిత్రీకరించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వే నంబర్ 94లో పేద ప్రజలు గుడిసెలు వేసుకుని ఉంటే.. సర్వే నంబర్ 89లో గుడిసెలు వేసుకున్నారంటూ రెవెన్యూ అధికారులు తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని వాపోయారు. మైత్రి హాస్పిటల్ యజమాని డాక్టర్ వీరభద్రయ్య, ఆయన సతీమణి డాక్టర్ బాలకుమారి ప్రోద్బలంతో అధికారులు తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. సర్వే చేసిన సమయంలో సరిహద్దులు భూమికి నాలుగు వైపులా గుర్తించాలి కానీ, ఒకవైపు మాత్రమే అధికారులు సరిహద్దు నిర్ణయించడం సరికాదని అభిప్రాయపడ్డారు. మైత్రి హాస్పిటల్ డాక్టర్ వీరభద్రయ్య, డాక్టర్ బాలకుమారి పేరుతో సర్వేనెంబర్ 94లో వంక పోరంబోకు భూమిలో 0.12.67 సెంట్ల భూమిని ఎలా రిజిస్ట్రేషన్ చేస్తారని ప్రశ్నించారు. తాము గుడిసెలు వేసుకున్న భూమి ప్రైవేటు భూమి అని తేలితే.. స్వచ్ఛందంగా గుడిసెలు తొలగిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ భూమి అయితే పేద ప్రజలకు పట్టాలు ఇవ్వాలని రెవెన్యూ అధికారులను కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వార్డు ప్లానర్ ఉరేసుకుని ఆత్మహత్య



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని మారుతీ నగర్ లో నగరపాలక సంస్థ పరిధిలోని అహుడా లో వార్డ్ ప్లానర్ గా పనిచేసే నాగ శ్రీ(38) అనే వివాహిత ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. తన ఇంట్లో మంగళ వారం ఉదయం ఉరేసుకుని ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించిన ఆమెను గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. దీంతో ఆమె పరిస్థితి విషమంగా ఉండడంతో గమనించిన వైద్యులు ఆమెకు మెరుగైన వైద్య సేవల కోసం అత్యవసర వైద్య విభాగంలో చేర్చారు. దీంతో ఆమె అత్యవసర వైద్య విభాగంలో చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యుత్ శాఖ ఎస్ఈ సంపత్ కుమార్ బదిలీని వెంటనే ఆపాలి

## – అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల నిరసన



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ గా బాధ్యతలు చేపట్టిన ఐదు నెలల కాలంలోనే దళిత సామాజిక వర్గానికి చెందిన సంపత్ కుమార్ ను ఉన్న ఫలంగా బదిలీ చేయడం అన్యాయమని, వెంటనే రాజకీయ బదిలీ ఆపాలని దళిత సంఘాల నాయకులు హెచ్చరించారు. ఎస్ఈ సంపత్ కుమార్ బదిలీని ఆపాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యస్. సి. సెల్ మాజీ పట్టణ అధ్యక్షులు సాకే. శివ శంకర్ ఆధ్వర్యంలో దళిత సంఘాల నాయకులు స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దళిత సామాజిక వర్గానికి చెందిన ఎస్ ఈ సంపత్ కుమార్ ను ఉద్దేశపూర్వకంగా ఐదు నెలలు గడవకముందే పదోన్నతి రెండు సంవత్సరాల కాలపరిమితి కాకనే ఉన్నపలంగా విధులకు భంగం కలిగిస్తూ, ఆయనకు ఏక్కడే గాని పోస్టింగ్ చూపించకుండా బదిలీ చేయడం అన్యాయం అన్నారు. కూటమి ప్రభుత్వంలో ఎస్సీ ,ఎస్టీలకు అన్యాయం జరగకుండా చూసుకుంటామని ఆ కుటుంబాలకు, ఆ ఉద్యోగస్తులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆ కుటుంబాల పైన ఎవరు తప్పు చేసినా వారిని ఉపేక్షించే పరిస్థితి లేదని వాగ్దానాలు, హామీలు చేసి నేడు వాటిని తుంగలో తొక్కి మాదిగ జాతి కులానికి చెందిన సంపత్ కుమార్ ను రాజకీయ కుట్రలతో అన్యాయం చేశారని విమర్శించారు. విద్యుత్ శాఖలో ఉద్యోగస్తుల గైడ్లెన్స్ ప్రకారం లేనిపోని ఆరోపణలు చేసి, నివేదిక సమర్పించి ట్రాన్స్ఫర్ కి ఒత్తాసు పలికారని విమర్శించారు. ఇలాంటి నీచమైన పనులు మరొకసారి పునరావృతం కాకుండా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరాహారదీక్షకు కూడా వెనకాడమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ డి. రవిరాజు, ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్న పెద్దన్న, గిరిజన ప్రజా సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షుడు జి.మల్లికార్జన నాయక్ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంత్రి సుదర్శన్, ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు చంద్ర, ఎమ్మార్పీఎస్ నాయకులు, పకీరప్ప, రాళ్ల పల్లి చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల నుండి కొనుగోలు చేసిన కందులకు నగదు జమ చేయాలి

## – జిల్లా కలెక్టర్ కు ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు విజ్ఞప్తి



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: రైతుల నుండి కొనుగోలు చేసిన కందులకు నగదును తక్షణమే రైతుల ఖాతాల్లో జమ చేయాలని జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ కు బుధవారం జిల్లా కలెక్టరేట్లో రైతు సంఘం జిల్లా నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ జిల్లాలో కంది పంటను మంచి దిగుబడి ఆశించి రైతులు సాగు చేస్తే కనీసం 6,7 రావాల్సిన దిగుబడి కేవలం ఒకటి,రెండు క్వింటాళ్లు రావడం జరిగిందని, రైతులు పెట్టిన పెట్టుబడి రాక అప్పుల పాలై గిట్టుబాటు ధర లేక నష్టపోవడం జరుగుతోందన్నారు. ప్రభుత్వం రూ.7,550 కంది పంటకు మద్దతు ధర ప్రకటిస్తే ఏ మూలకు సరిపోవడంలేదని, రూ 2,450 బోనస్ ప్రకటించి రైతులకు క్వింటాకు రూ.10 వేలు ప్రకారం అందించాలన్నారు. అప్పుడే రైతులకి న్యాయం జరుగుతుందన్నారు. జిల్లాలో దాదాపుగా 50,వేలు హెక్టార్ల లో కందిపంటసాగుచేసిన చీడపీడలతో వర్షాభావంతో పూత పింద రాలిపోయి రైతులు పెట్టిన పెట్టుబడి కూడా రాక ఇబ్బంది పడుతున్నారని కలెక్టర్ కు వివరించారు. మార్కెపెడ్ ద్వారా కొనుగోలు చేసిన కందులకు తక్షణమే రైతుల ఖాతాలోనగధు జమ చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకుపోగా అక్కడ ఉండే జిల్లా అధికారులకు మార్క్ ఫెడ్ అధికారులు కలెక్టర్ కార్యాలయం దగ్గరికి రమ్మని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వారితో మాట్లాడి రైతులకు నగదును జమ చేసే విధంగా ఆదేశిస్తామని జిల్లా రైతు సంఘం కమిటీకి హామీ ఆమె ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చెన్నప్ప యాదవ్, ఉపాధ్యక్షులు రామకృష్ణ, నాయకులు మధు యాదవ్, శ్రీకాంత్ ,ఏఐవైప్ జిల్లానాయకులు,ధను, అశోక్, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

# నసనకోట ఎంజెపి పాఠశాల అప్ గ్రేడ్ చేయడం హర్షనీయం..

## – రాప్తాడు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన దళిత సైన్యం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ ముత్యాలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రామగిరి మండలం నసనకోట ఎంజెపి గురుకుల పాఠశాల ను జూనియర్ కళాశాలగా అప్ గ్రేడ్ చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై విద్యార్థులు, తల్లిదండ్రులు,ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని దళిత సైన్యం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ ముత్యాలు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించిన బీసీ సంక్షేమ శాఖ సమీక్షా సమావేశంలో ఎం జె పి గురుకుల పాఠశాల అప్ గ్రేడ్ చేస్తూ ఆదేశాలు జారీ చేయడం మైలురాయిగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఏపీ ముత్యాలు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా తీసుకున్న ఈ నిర్ణయం ఎంతో ప్రయోజనకరమని పేర్కొన్నారు. పాఠశాల అప్ గ్రేడ్ వెనుక ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ నిరంతర కృషి ఉందని, గతంలోనే ఆమె ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ఇతర ఉన్నతాధికారులతో చర్చలు జరిపారని గుర్తు చేశారు. రాప్తాడు ఎమ్మెల్యేగా పరిటాల సునీతమ్మ బాధ్యతలు స్వీకరించిన ఏడు నెలల కాలంలో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందేలా దృష్టి పెడుతూనే, పేద విద్యార్థుల మెరుగైన విద్య అందించడానికి కృషి చేస్తున్నారని ఆయన కొనియాడారు.

# కొత్త రేషన్ కార్డుల ప్రక్రియను చేపట్టాలి

రాయదుర్గం, మేజర్ న్యూస్: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధికి కొత్తగా వివాహాలు చేసుకున్న లక్షల కుటుంబాలు. కొత్త కార్డులు లేక గత 8 నెలలుగా ఎదురు చూస్తున్నాయని, కొత్తరేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియను ప్రభుత్వం వెంటనే చేపట్టాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బి. మల్లికార్జున కోరారు. ఈ మేరకు ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. నూతనంగా వివాహాలు చేసుకున్న కొత్త దంపతులకు రేషన్ కార్డు నమోదు గుదిబండగా మారుతోందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే జూలై, ఆగస్టు నెలల్లో కొత్త కార్డులు మంజూరు చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం, ఇంతవరకు కొత్తరేషన్ కార్డుల మంజూరు పై ఎటువంటి పురోగతి చూపలేదని ఆరోపించారు. కొత్త కార్డులు, చేర్పులు, మార్పుల కోసం వైసీపీ ప్రభుత్వంలో 3.36 లక్షల ధరఖాస్తులు పెండింగ్లో ఉన్నట్లు అధికారుల నివేదికలు చెబుతున్నాయన్నారు. కావున కొత్త కార్డుల మంజూరు ప్రక్రియను ప్రభుత్వం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు మధు, తిమ్మరాజు, రవి, రమేష్, మల్లికార్జున, రామంజి, అజయ్ కుమార్, ముని, అంజి, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు మల్లికార్జున పాల్గొన్నారు.



## అంగజాల అఖిలకు పదివేల ఆర్థిక సహాయం



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండలం తరిమెల గ్రామానికి చెందిన అంగజాల లక్ష్మీదేవి అంగజాల బాలయ్య కుమార్తె అఖిల వివాహనంకు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈసందర్భంగా దండు మాట్లాడుతూ అంగజాల అఖిల వివాహంనకు ఆర్థిక సహాయం అందించడం తనకు సంతోషకరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తరిమెల గ్రామ కమిటీ అధ్యక్షులు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై ఎమ్మెల్యే కార్యాలయంలో వినతి



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : ఏఐటియుసి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ( ఏఐటియుసి) శానిటేషన్ అండ్ ఇంజనీరింగ్ కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో పలు సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే బాలకృష్ణ కార్యాలయంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాసరావుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా కోశాధికారి బాబు మరియు శానిటేషన్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సిద్ధగిరి సురేష్ మాట్లాడుతూ ఏదైతే ఆప్కాస్ రద్దుచేసి కార్పొరేట్ కంపెనీలకు ఏజెన్సీలకు అప్పగించొద్దని మున్సిపాలిటీ నే పూర్తి బాధ్యత వహించాలని ఇంజనీరింగ్ కార్మికులను శానిటేషన్ కార్మికులను రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కార్మికులు క్లాప్ ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు, హిందూపురం సిపిఐ జాయింట్ సెక్రెటరీ ఇస్మాయిల్, ఆటో యూనియన్ అధ్యక్షులు నౌషాద్, జియా ఆటో యూనియన్ నాయకులు మరియు శానిటేషన్ అధ్యక్షులు ముత్యాలప్ప, గౌరవ అధ్యక్షులు వీరప్ప, సహాయ కార్యదర్శి నవీన్ కుమార్, వెంకటేష్, సిద్ధమ్మ, లక్ష్మీదేవి, లక్ష్మమ్మ, ఇంజనీరింగ్ యూనియన్ రాజు అధ్యక్షులు రంజాన్, ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం, సహాయ కార్యదర్శి నరేష్, గంగాధర్, శివ శంకర్, అయినార్ పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఉపాధి మార్గాలు




తనకల్లు, మేజర్ న్యూస్ :మహిళలు ఆర్థికంగా ఎదిగి పలువురికి ఉపాధి చూపే మార్గ మే షేడ్ నెట్ కార్యక్రమం అని జిల్లా ఆర్టికల్చర్ అధికారి చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం స్థానిక చౌడేశ్వరి మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో తనకల్లు, నల్లచెరువు మండలాల రైతులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సంఘాల ద్వారా షేడ్ నెట్ కార్యక్రమాన్ని విస్తరింప చేయాలనే ఆలోచనతో నాబార్డ్ సంస్థ ద్వారా నిధులు మంజూరయ్యాయని షేడ్ నెట్ లను ఉప యోగించి కూరగా యలు, ఆకుకూరలు పండించి ఆర్థికంగా అభివృద్ధి చెందా లన్నదే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. హార్టికల్చర్ అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉద్యాన శాఖ ద్వారా ఏ పంటలకు ఏ ఏ రాయితీలు వస్తాయనే విషయాలను వివ రించారు. సంఘాల సభ్యుల ద్వారా షెడ్ నెట్ ను ఉపయోగిం చుకొని పంటలు పండించి వీరు లబ్ధి పొందడమే కాక ఇతరులకు ఉపాధి చూపేందుకు ఆస్కారం ఉందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సంఘ సభ్యులతో పాటు సిబ్బంది చొరవ తీసుకొని పనిచే యాలని పిడి నరసయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఎం రామ్మోహన్, ఏరియా కోఆర్డినేటర్ రవీంద్ర, ఏపీఎంలు రమణప్ప, జయంతి, మండల హార్టికల్చర్ అధికారి లావణ్య, టిడిపి మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, సంస్థ ప్రతినిధి గణేష్, జన జాగృతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 22న అనంతలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పర్యటన

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఈనెల 22న అనంతపురం నగరంలోని గుత్తి రోడ్డు బల్లా కన్వెన్షన్ హాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి అనుబంధ సంఘాల కార్యవర్గ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బిసి ఆర్ దాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథులుగా హాజరవుతారని, ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి అనుబంధ విభాగాల కమిటీ జాతీయ ,రాష్ట్ర ,జిల్లా ,మండల, గ్రామ కమిటీ నాయకులు ,కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని దాస్ పిలుపునిచ్చారు.

# నిరుపేద సొంతింటి కలను నెరవేర్చిన ఎమ్మెల్యే

- ఒకప్పుడు బాత్రూంలో నివాసం - ఇప్పుడు సొంతింటి కల నెరవేరిన వైనం
- తన సొంత ఖర్చులతో నివాసం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు
- ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమలకు కృతజ్ఞతలు తెలిపిన దంపతులు

మడకశిర, మేజర్ న్యూస్ : ఒకప్పట్లో బాత్రూం లో నివాసం ఉన్న నిరుపేద కుంటుంబం ఇప్పుడు తన సొంతింటి కలలతో బుధవారం నూతన గృహ ప్రవేశంతో వారి జీవితాలలో వెలుగులు నింపుతూ, ఓ నిరుపేద కుటుంబ కల నెరవేర్చిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు. మండల పరిధిలోని హెచ్ ఆర్ పాళ్యం గ్రామానికి చెందిన నరసింహ మూర్తి లక్ష్మీదేవమ్మా దంపతులకు ఉండడానికి ఇల్లు లేక ఒక చిన్న బాత్రూం నే నివాసంగా ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో అప్పటి ఎమ్మెల్యే అధికారులకు ఎన్ని సార్లు విన్నవించిన పక్కా ఇల్లు ను మంజూరు చేయని వైనాన్ని దంపతులు ఎమ్మెల్యే రాజు కు వివరించారు. ఈ విషయం తెలుకున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అదే రోజు గ్రామానికి వెళ్లి ఆ కుటుంబ పరిస్థితి చూసి చలించిపోయారు. ఆ నరసింహ మూర్తి లక్ష్మీదేవమ్మ దంపతులకు ఆమిదలగుంది పంచాయతీ హెచ్ఆర్ పాళ్యం గ్రామంలో నరసింహమూర్తి ఏడు సంవత్సరాల నుంచి ఇల్లు లేక బాత్రూంలో నివసిస్తున్నటువంటి కుటుంబానికి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు గారు తన సొంత నిధులతో ఇల్లును నిర్మించి గృహప్రవేశ కార్యక్రమంలో మడకశిర ఎమ్మెల్యే



ఎమ్మెస్ రాజు గారు మరియు మడకశిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి గారితో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, జనరల్ సెక్రెటరీ రంగే గౌడ్, క్లస్టర్ ఇంచార్జ్ నాగరాజు , కౌన్సిలర్ బలరాం ,భాస్కర్ రెడ్డి, మంజునాథ్, గిరి, నరసేగౌడ్, జైపాల్, రామచంద్ర, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే శ్రావణిశ్రీకి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా సహాయ కార్యదర్శి రాచేపల్లి సూర్య ప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షులు తరిమెల గిరి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. శింగనమల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైన్స్ గ్రూపులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలానే బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. కళాశాల వచ్చే విద్యార్థుల కోసం బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు. గార్లదిన్నె మండలంలో బాలికల కోసం ప్రభుత్వ బాలికల హాస్టల్ ను ఏర్పాటు చేయాలన్నారు. గార్లదిన్నె మండల కేంద్రంలో ఒక్క ప్రభుత్వ సంక్షేమ వసతి గృహం కూడా లేదన్నారు. కేజీబీవీలు గురుకులాలకు సంబంధించిన సీట్ల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. గార్లదిన్నె మండల కేంద్రంలో ఉన్న మోడల్ స్కూల్ కు సంబంధించి బస్సు రవాణా సదుపాయాన్ని



ఏర్పాటు చేయాలన్నారు. మైనారిటీ గురుకుల పాఠశాలకు సంబంధించి భవనాల సంఖ్యను పెంచి నిర్మాణం చేయాలని ఎమ్మెల్యేకు తెలిపామని అన్నారు. వీటిపై ఎమ్మెల్యే శ్రావణశ్రీ సానుకూలంగా స్పందించి అసెంబ్లీ సమావేశాల వేదికగా విద్యారంగ సమస్యల మీద మాట్లాడి విద్యారంగంలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సోము, నాగభూషణ్, సాయి కృష్ణ,రాకేష్ పాల్గొన్నారు.

## ఘనంగా సీతా రాముల విగ్రహ ప్రతిష్ట

### - పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కొర్తికోట గ్రామంలో సీతారాముల విగ్రహ ప్రతిష్ట బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ విచ్చేశారు. ముందుగా ఎమ్మెల్యేకి పూలమాలతో ఘనంగా స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి కల్యాణములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ 3 రోజులుగా గ్రామంలో ఒక పండగ వాతా వరణం గా సీతారాముల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తున్న గ్రామస్తులకి మాజీ సర్పంచ్ మస్తాన్ వలీ, మాజీ ఎంపీటీసీ మంజునాథలను అభినందించారు. ఉదయమే విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అనంతరం రాముల వారి కళ్యాణం వేద మంత్రాల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు కావడి ప్రవీణ్ కుమార్, కోటిరెడ్డి, సోంపాలెం నాగభూషణ, క్లస్టర్ ఇంచార్జ్ పీజీ మల్లి కార్జున, మంజునాథ, హనుమంత్ రెడ్డి, మధుకర్ నాయుడు, సిద్ధు, గిరిధర్ నాయుడు, వెంకట రమణ, రామకృష్ణ, అమర్నాథ్ రెడ్డి, శివరాం, గంగులప్ప, రాజశేఖర్, వెంకటేష్, గ్రామస్తులు, మహిళలు పాల్గొ న్నారు.



## ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలి...

- కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు
- కడపలో నిర్వహించే మహాసభ ను జయప్రదం చేయండి



పుట్లూరు,మేజర్ న్యూస్ :ఏపి రైతు సంఘం మరియు కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో పుట్లూరు మండల అరకటివేముల గ్రామంలో ప్రాజెక్టుల మహాసభ కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీటి రామాంజనేయులు మాట్లాడుతూ కరువు,వలసలు ఆత్మహత్యలకు నిలయంగా మారిన రాయలసీమ సమస్యలకు శాశ్వత పరిష్కారంను ప్రభుత్వం చూపించాలని కోరారు. పెండింగ్ లోని ప్రాజెక్టులు,పంట కాలువలకు పూర్తిగా నిధులు విడుదల చేయాలని, నీటి వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలని,నికర జలాలు కేటాయించి ప్రతి ఊరికి త్రాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ప్రతి ఎకరాకు సాగునీరు సాధించాలన్న లక్ష్యంతో మరో మారు ఉద్యమానికి సన్నద్ధం చేసేందుకు కడపలో నిర్వహించనున్న నెల్లూరు, ప్రకాశం ప్రాజెక్టుల మహా సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చిన్నకృష్ణుడు, గోపాల కృష్ణ,చిన్నకుళ్ళాయప్ప,చిన్న ఓబులేసు, బాల నరసింహుడు,లక్ష్మయ్య ఆంజనేయులు ,రాజు, కుల్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పారిశ్రామిక ఉపాధి శిక్షణ కోసం

### మైనారిటిల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ సోసైటి ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్అండ్ ఎంటర్ ప్రైజస్ డెవలప్మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్లో (సీడాప్) ఆధ్వర్యంలో ఉచిత పారిశ్రామిక ఉపాధి శిక్షణ కోసం ఆసక్తి కలిగిన మైనారిటి యువతి,యువకులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటి కార్పొరేషన్ ఈడి (ఎఫ్ఏసీ) డి.సుబ్రమణ్యం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మైనారిటిలు (ముస్లింలు, దుదేకుల ముస్లింలు, క్రిస్టియన్లు, సిక్కులు, బౌద్ధులు, పారశీకులు, జైనులు) యువతి,యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్స్, ఆధార్కార్డు, రేషన్కార్డు, బ్యాంకు పాసుపుస్తకం జిరాక్స్ కాపీలను జిల్లా కలెక్టరేట్ ఆవరణంలో మైనారిటి కార్పొరేషన్ కార్యాలయంలో అందచేయాలని ఆయన తెలిపారు. మరింత సమాచారం సెల్ నెం. 9849901138కు సంప్రదించాలని ఈడి తెలిపారు.

## ఆటోను ఢీకొన్న ఐచర్ వాహనం

### - నలుగురికి తీవ్ర గాయాలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లాలోని ఆత్మకూరు మండలం ముట్టాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద ఆటోను ఐచర్ వాహనం ఢీకొన్న సంఘటనలో ముట్టాల గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ రామకృష్ణ తో పాటు మరో ముగ్గురు ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన బుధవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ఆత్మకూరు నుంచి ముట్టాల గ్రామానికి ఆటోలో వస్తుండగా ఎదురుగా వచ్చిన ఐచర్ వాహనం వేగంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ రామకృష్ణ తో పాటు, కామాక్షి, లక్ష్మక్క, నజిమున్ అనే ముగ్గురికి గాయాలయ్యాయి. గాయపడిన వారిని 108 సహాయంతో అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. వారిలో ఆటో డ్రైవర్ రామకృష్ణ పరిస్థితి విషమంగా ఉండడంతో అతనిని మెరుగైన వైద్య చికిత్సల కోసం తిరుపతి స్విమ్స్ ఆసుపత్రికి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు

నల్లచెరువు, మేజర్ న్యూస్ :ఈబిసి, కమ్మ, రెడ్డి, క్షత్రియ, వైశ్య, బ్రాహ్మణ, మేదర, కుమ్మరి, కాపు, బలిజ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం అందించే సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు నేడు ఉదయం 9:30 నుంచి సాయంత్రం నాలుగు వరకు మౌఖిక పరీక్షలు నిర్వహించనున్నట్లు. ఎంపీడీవో రఘునాథ్ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. మౌఖిక పరీక్షలకు హాజరై అభ్యర్థులు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న పత్రం, కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, రేషన్, ఆధార్, బ్యాంకు ఖాతా పత్రాలు తీసుకొని రావాలని కోరారు.

## లేపాక్షిలో ఇంటర్వ్యూలు



లేపాక్షి, మేజర్ న్యూస్: లేపాక్షి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సబ్సిడీ రుణాలు మంజూరు కోసం బుధవారం ఉదయం ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కాపు, రెడ్డి, కమ్మ, బీసీ, కార్పొరేషన్ కి సంబంధించి 54 యూనిట్లు గాను 271 మంది దరఖాస్తు చేసుకోగా 174 మంది హాజరు కాగా అందు లో 79 మంది హాజరు కాలేకపోయారని ఎంపీడీవో నరసింహ మూర్తి తెలిపారు. ఇందులో ఈ కార్యక్రమంలో అధికారులు బ్యాంక్ మేనేజర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వైసిపి కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల పరిధిలోని గురుగుంట్ల గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త ఈడిగ నరసింహుడు(65) అనారోగ్యం తో బుధవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న వైఎస్ఆర్ సీపీ నాయకుడు నాగలగుడ్డం దాసరి వెంకటరమణ గ్రామానికి వెళ్లి ఈడిగ నరసింహుడు భౌతికకాయానికి నివాలర్పించారు. అనంతరం మృతుడి భార్య కృష్ణవేణి,కుమారుడు ఆటో నాగరాజుకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఎల్లప్పుడూ తాను అండగా ఉంటానని చేతనౌనంత సహాయం చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పుల్లప్ప,జగన్మోహన్ రెడ్డి,నాగలింగం, దైవ యత్నం, మల్లికార్జున,ప్రభాకర్, రమేష్ బాబు,యోగేంద్ర రెడ్డి,మహేందర్ రెడ్డి,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## వారసత్వ ఆస్తిని ఏకపక్షంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు

### - న్యాయం చేయాలని రెవిన్యూ అధికారులకు ఎమ్మార్పీఎస్ నాయకులతో కలసి బాధితుడి వినతి



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : తాత సంపాదించిన ఆస్తి వారసత్వంగా కుటుంబంలో అందరికి సమానంగా రావాల్సి ఉండగా, అయితే ఏక్షపక్షంగా ఆస్తిని రిజిస్ట్రేషన్కు తనకు అన్యాయం చేశారని, న్యాయం చేయాలని ధర్మవరం మండలం నేలకోట గ్రామానికి చెందిన చెన్నంపల్లి కోటప్ప ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పూజారి చెన్నకేశవులు, నాయకులు నారాయణస్వామి, ఆర్టీఐ కార్యకర్త కురుగుంట గోవిందులతో కలసి ధర్మవరం ఆర్డీవో కార్యాలయ ఏవోకు బుధవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా బాధితుడు చెన్నంపల్లి కోటప్ప మాట్లాడుతూ ధర్మవరం మండలం నేలకోట గ్రామపొలం సర్వేనెంబర్ 128 లో 6.72 సెంట్లు భూమి మా తాత చెన్నంపల్లి అద్దాలపుల్లప్ప పేరు మీద ఉన్న రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ద్వారా 1950 సంవత్సరం లో కొనుగోలు చేసిన భూములకు, మానవడిగా నాకు కూడా వారసత్వంగా దక్కాల్సిన భూమిని, సమాన భాగ పరిష్కారాలు కాకుండా అద్దాల పుల్లప్ప కుమారుడు అతని రెండవ భార్య, ఆమె కూతుర్లకు ఏకపక్షంగా దక్కే విధంగా రిజిస్ట్రేషన్లు చేసుకుని ఆన్లైన్లో నమోదు చేసుకుని, నాకు అస్తిలో అన్యాయం చేశారన్నారు. ఈ విషయంపై తాను శ్రీ సత్య సాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ కు ఫిర్యాదు చేయగా, ఆర్వో ఆర్ ద్వారా న్యాయం చేయాలని ఫిబ్రవరి 2024న జెసి కోర్టులో దరఖాస్తు చేయగా, కేసు నెం.314/2024 గా కేసు రిజిస్టర్ చేసి, జెసి కలిసిన వెంటనే మార్చి నెల మొదటి వారంలో అందరికి ఆర్ఓఆర్ కు హాజరయ్యే విధంగా నోటీసులు పంపుతామని తెలిపారు. కోర్టులో పుల్లప్ప కుమారుడు,భార్య,కుతూర్లు వివరణలు, సదరు రికార్డులను బట్టి నిర్ణయాలు తీసుకుంటామని జెసి తెలియజేశారన్నారు. ఈ కేసులో ప్రస్తుతం జెసి కోర్టులో ఉన్నందున్న సదరు భూమి కేసు పూర్తి అయ్యేంత వరకు, ఆ భూమిని డిస్ప్యూటి రిజిస్ట్రర్లో డిస్ప్యూట్గా నమోదు చేయాలని ధర్మవరం తహశీల్దార్, ఆర్డీవో కార్యాలయ ఏవోకు జెసి కోర్టు కేసు కాపిలను అందచేశామని చెన్నంపల్లి కోటప్ప తెలిపారు. తాత వారసత్వ అస్థి సమానంగా బాధితుడు చెన్నంపల్లి కోటప్పకు రావాల్సి ఉందని, వారికి న్యాయం జేయాలని రెవిన్యూ అధికారులను ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కోరారు.

## ప్రభుత్వ నిబంధనలతో అల్లుమ్ని అసోసియేషన్

### - ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మాణిక్యరావు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటు చేసి 25 వసంతాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో ప్రభుత్వ ఉన్నత అధికారులకు పూర్తిస్థాయిలో నివేదికలు అందించిన తర్వాతనే అలుమ్ని అసోసియేషన్ ను ఏర్పాటు చేశామని ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మాణిక్యరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం ప్రత్యేకంగా మాట్లాడుతూ ఈ ఏడాది సిల్వర్ జూబ్లీ వేడుకలను నిర్వహించేందుకు పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. అదేవిధంగా పూర్వ విద్యార్థులతో ప్రత్యేకంగా అసోసియేషన్ను ఉన్నతాధికారులకు పూర్తి సమాచారం అందించి ఏర్పాటు చేశామన్నారు. ప్రతి విద్యార్థితో 5000 చొప్పున అందించే వ్యవహారంలో రాష్ట్రంలోని అన్ని కళాశాలలో ఆయా పూర్వ విద్యార్థుల అసోసియేషన్కు అందించడం ఆనవాయితీ అని తెలిపారు. వైద్యులను ఎలాంటి పరిస్థితులలోనూ వేధింపులకు గురిచేసి డబ్బులను వసూలు చేయడం లేదన్నారు. వారి ఇష్టపూర్వకంగా అందించే వాటిని మాత్రమే స్వీకరిస్తున్నామని తెలిపారు. కొంతమంది కుట్ర వ్యవహారంతో తనపై అసత్య ఆరోపణలను చేస్తున్నారని తెలిపారు. ఈ వ్యవహారంలో అత్యంత పారదర్శకంగా వ్యవహరించి సిల్వర్ జూబ్లి వేడుకలను నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్ర మంత్రి అలూమ్ని ద్వారా కళాశాలకు సమకూరిన మొత్తం డబ్బును ఎంత తీసుకున్నారని ప్రశ్నించారన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని వివిధ మెడికల్ కళాశాలలో పెద్ద ఎత్తున అలూమని ద్వారా కళాశాలలకు అండగా నిలుస్తున్న నేపథ్యంలో తాము కూడా ప్రత్యేకంగా ఈ ఏడాది ఈ అంశాన్ని ప్రారంభించామన్నారు. దీనిని అత్యంత బాధ్యతాయుతంగా కొనసాగించేందుకు తాము కృషి చేస్తామని తెలిపారు. ఇందులో ప్రభుత్వం మెడికల్ కళాశాలలోని అత్యుత్తమైన వైద్యాధికారులను సభ్యులుగా పెట్టి రానున్న ఏడాదిలో కొత్తవారికి అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఇందులో ఎలాంటి అనుమానాలు అవసరం లేదని తెలిపారు.

## రీసర్వే పకడ్బందీగా చేయాలి...

### - జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



నార్పల,మేజర్ న్యూస్ : రీసర్వే పకడ్బందీగా చేయాలని, రీసర్వే జట్టు ప్రతి రోజు గ్రామంలో నిర్ణీత సమయంలో రీసర్వే పనులు ప్రారంభించాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. బుధవారం నార్పల మండలం లోని దగ్గుమర్రి గ్రామంలో రీసర్వే పనులను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భం గా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ సరిహద్దులు, బ్లాక్ సరిహ ద్దులు, ప్రభుత్వ స్థలాలు సరిహద్దులను పక్కగా నిర్ణయించాల న్నారు. రీ సర్వే గురించి గ్రామ ప్రజలకు అవగా హన కల్పించాలని, వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేయాలని, వారికి గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియ గురించి తెలియజేసి వారికి సంబంధిత నోటీసులు ఇవ్వాలన్నారు. రీసర్వే చేసే పొలాల సమాచారం రైతులకు ముందుగా తెలిపి వారి సమక్షంలో సర్వే పనులు నిర్వహించాలన్నారు. అలాగే %ఖీూూా=% పనులు ప్రతి రోజు నిర్వహించి ఏవైనా మార్పులు ఉంటే వాటిని గుర్తించి వాటిని సరి చేయాలన్నారు. రస్తా సమస్యల మీద ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ స్థలాలు, చెరువులు, వంకలు, రహదారులు విస్తీర్ణములు సక్రమంగా నమోదు చేయాలన్నారు. వివాదమైన భూముల విషయంలో ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం నార్పల తహసిల్దార్ కార్యాలయాన్ని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. తహసిల్దార్ కార్యాలయం ద్వారా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, పాల్గొన్నారు.




## సాయి ప్రూడెంట్ స్కాలర్షిప్‌లకు దరఖాస్తు చేసుకోండి

పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : సాయి ప్రూడేంట్ స్కాలర్షిప్ లకు దరఖాస్తు చేసుకోవాలని డైరెక్టర్ ప్రశాంతి, ప్రిన్సిపల్ బాలకోటేశ్వరి పేర్కొన్నారు. బుధవారం సంస్కృతి స్కూల్ ఆఫ్ బిజినెస్ కళాశాలలో ఈ మేరకు గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రశాంతి, ప్రిన్సిపల్ బాల కోటేశ్వరి మాట్లాడుతూ జర్మనీలోని అనాహత సిట్టింగ్ ఫౌండేషన్ ద్వారా ఈ స్కాలర్షిప్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. రెండు సంవత్సరాల ఎంబీఏ ప్రోగ్రాం కోసం హాస్టల్ సౌకర్యాలతో ఉచిత విద్యను పొందేందుకు ఒక అవకాశం కల్పించిందన్నారు. ఏదైనా అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు ఈ స్కాలర్షిప్ పరీక్ష రాయడానికి అర్హులన్నారు. ఈ పరీక్ష సంస్కృతి స్కూల్ ఆఫ్ బిజినెస్ క్యాంపస్లో ఫిబ్రవరి 23వ తేదీ నిర్వహించడం జరుగుతుందని, ఈ పరీక్ష ఉదయం 9గంటలకు ప్రారంభ మవుతుందన్నారు. మరిన్ని వివరాల కోసం 91000 64545, 9100974544, 9100974537 నంబర్లకు సంప్రదించవలసినదిగా కోరుతున్నామన్నారు.

## తెదేపా నాయకుడి అంత్యక్రియలకు హాజరైన ఎమ్మెల్యే



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలోని మీసాలవాండ్లపల్లి గ్రామానికి చెందిన రవీంద్రారెడ్డి మృతి చెందారు. బుధవారం కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించగా, పుట్ట పర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజర య్యారు. రవీంద్రారెడ్డి మృతి చెందాడని సమాచారాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే హుటాహుటిన ఆ గ్రామానికి విచ్చేసి మృతుడు కుటుం బాన్ని పరామర్శిం చారు. మృతుడు భౌతికాయానికి సంద ర్శించి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఇంటి పెద్ద దిక్కుగా ఉన్న రవీంద్రారెడ్డి మృతితో తీవ్ర విషాదంలో ఉన్న ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియ జేసి ఎమ్మెల్యే సింధూర రెడ్డి వారిని ఓదార్చారు. అన్ని విధాలుగా తెదేపా పార్టీ అండగా ఉంటుం దని వారికి భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే తో పాటు మండల కన్వీనర్ మైలే శంకర్ , సుధాకర రెడ్డి ,గడ్డం రమణారెడ్డి ,కేశవరెడ్డి వంకర కుంట సూర్య నారాయణ రెడ్డి ప్రసాద్ రెడ్డి , మధు ,మహేష్ , దొన్ని కోట రమణ , రెడ్డిపల్లి శ్రీరాములు, రమణా రెడ్డి నారాయణ స్వామి, రెడ్డిపల్లి నాయుడు తదితరులు ఉన్నారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

నంబులపూలకుంట, మేజర్ న్యూస్: మండలంలోని దిగవ గూటిబైలు గ్రామం నందు బుధవారం శ్రీ చత్రపతి మహారాజ్ జయంతి వేడుకలను భారతీయ జనతా పార్టీ సత్యసాయి జిల్లా సమాచారం చట్ట హక్కు జిల్లా కన్వీనర్ జయరాం ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. చత్రపతి శివాజీ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ భారతీయుల ఆత్మ గౌరవానికి నిలువెత్తు రూపం, యావత్ భారత జాతికి పూర్తి శిఖరం చత్రపతి శివాజీ అని కొనియాడారు. 300కు పైగా యుద్ధాలు చేసి ఏ ఒక్క యుద్ధంలోనూ గెలుపు తప్ప ఓటమి ఎరుగని మరాఠా యోధుడు శివాజీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వేమనారి, భాస్కర, కొండమ్మ రమణమ్మ, జ్యోతి, తులసి, ఉత్తమ్మ, ఈశ్వరమ్మ, లక్ష్మి నరసింహ, చిన్న, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి విగ్రహ ప్రతిష్ఠ

### – సర్ప, దైవ రూపాలలో కొలువైన సుబ్రహ్మణ్యస్వామి





ముదిగుబ్బ, మేజర్ న్యూస్: మండల పరిధిలోని గుంజేపల్లి గ్రామ శివా రులో ప్రకృతి రమణీ యతల మధ్య భక్తులకు భక్తి పారవశ్యం కలగజేసి అత్యంత రమణీయంగా నిలిచిన కన్యకల గొంది సమీపాన దాతల సహకారంతో నిర్మించిన విశాల దేవాలయంలో బుధవారం వేలాది భక్తులు జయ జయ వేద పండితుల వేద మంత్రోచ్ఛరణల మధ్య శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి విగ్రహ ప్రతిష్టను సప్త శేషు సుబ్రమణ్య స్వామి దేవాలయంలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. దాతలు, ఆలయ ధర్మకర్తల ఆధ్వర్యంలో భారతీయ దేవాలయ సంస్కృతి సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు ఆగమ శాస్త్ర విధానంలో భక్తి భావం తొనికేసలాడేలా లక్షలాది రూపా యలు వెచ్చించి అన్ని వసతులు తో రమణీయంగా నూతన దేవాలయాన్ని నిర్మించి ప్రారంభించారు. బుధవారం తెల్లవారు జామున శ్రీవిద్య నృసింహ భారతి మహా స్వామిజి, శ్రీ శృంగేరి విరూపాక్ష మఠం, అనంతపురం శ్రీ జగద్గురు దత్తాత్రేయ మహాసంస్థానం వారి మార్గ నిర్దేశం ఆధ్వర్యంలో యంత్ర ప్రతిష్టాపన, బింబ ప్రతిష్టాపన, ప్రాణ ప్రతిష్ట, మహా కుంభాభిషేకం మధ్య ప్రత్యేక హెూమాలు, అవగాహనల మధ్య శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారీగా భక్తులు తరలివచ్చి పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. 17వ తేదీన అంకురార్పణ ప్రదోష పూజ, అగ్ని ప్రతిష్టాపన నిర్వహించగా 18వ తేదీన ధ్వజ శికర ప్రతిష్టాపన, సర్ప సూక్త పారాయణం, నవగ్రహ జపాలు, హెూమాలు, ధ్వజ శిఖర మూల మంత్ర హెూమం మధ్య ధ్వజ శికర ప్రతిష్టాపన నిర్వహించారు. గత మూడు రోజులుగా దేవాలయ ఆవరణలో ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి పెద్ద ఎత్తున ప్రజలు భక్తిశ్రద్ధలతో తరలి వచ్చి స్వామి వారి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త చౌటుపల్లి వేణుగోపాల్ స్థల, ఆలయ ప్రాముఖ్యతను ప్రతిని ఈ విధంగా తెలియ జేశారు. ప్రస్తుతం కన్యకల గొందిగా ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా విలసిల్లుతున్న ఈ ప్రాంతం కీకారణ్యమని, కన్యకల గొందిగా పిలవబడే ఈ ప్రాంతంలో అక్క దేవతలు నిలయ ముగా ప్రజల నుండి పూజలు అందుకుంది అన్నారు. పూర్వం కౌండిన్య మహాముని ఈ ప్రాంతంలో తపస్సు చేసే వారిని ఈ ప్రాంతంలో కొలువైన అక్కదేవ తలను గుర్తించి పూజలు హెూమాలు చేసేవారని, ఈ నేపథ్యంలో ఆది దేవత శక్తి మాత అయిన పార్వతి విగ్రహాన్ని ప్రతిష్టించి పూజలు చేసేవారన్నారు, అనంతరం ఆదిదేవుడు రుద్రుడిని ప్రతిష్టించారన్నారు. స్థల మహత్యం ప్రాముఖ్యతను గుర్తించిన ప్రజలు అక్కదేవతల పూజలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకునే వారన్నారు. సుబ్బదాసు అనే భక్తుడు ఇక్కడి అక్కదేవతలను పూజిస్తూ యోగ సాధన చేసే వారిని భక్తులకు భక్తితత్వం బోధించే వారన్నారు. ఇక్కడే జీవ సమాధి పొందారన్నారు. అక్కదేవతల ఒక గుహలో పూజలు అందుకునే వారన్నారు. గుహ పై భాగంలో శివుని దేవాలయం నిర్మించి పూజలు చేసేవా రన్నారు. ఈ దేవాలయ ఆవరణలో ఉన్న కొలనులో ఏడాది పొడవునా నీరు నిలువ ఉంటుందని పొలంలోని చేపలు కోసిన అనర్థాలు ఎదురవుతాయని భక్తులు భావించే వారన్నారు. కొద్ది కాలం క్రితం భగవంతుని సంక ల్పం, ప్రేరణ, ఆశీర్వాదాలతో ఈ ప్రాంతంలో సుబ్రహ్మ ణ్యస్వామికి దేవాలయం నిర్మించాలన్న సంకల్పం తనకు కలిగిందన్నారు. ఈ మహాకార్యాన్ని చేపట్టడానికి దాతల సహాయ సహకారాలు పొంది తనవంతుగా నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందన్నారు. సాధారణంగా సుబ్రహ్మణ్య స్వామి సర్ప రూపంలో గానీ, దైవ రూపంలో గానీ కొలువై భక్తులకు దర్శన భాగ్యం కల్పించడం జరుగుతుందని, ఈ దేవాలయంలో ప్రత్యేకంగా స్వామి వారు సర్ప, దైవరూపాలలో శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామిగా భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తున్నారన్నారు. దైవసం కల్పానికి, మానవ సంకల్పం తోడుగా ఈ దేవాలయం రూపుది ద్దుకొందని తెలిపారు. గతంలో కన్యకల గొంది లోని అక్కమ్మ దేవతలు, పరమశివుడు భక్తుల నుండి పూజలు అందుకుంటుండగా, నేటి నుండి శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తారన్నారు. భక్తులు భారీగా తరలివచ్చి దైవానుగ్రహం పొందాలన్నారు . తన సంకల్పానికి భగవంతుని ప్రేరణకు సహాయ సహకారాలు అందించిన దాతలు అందరికీ ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## వివాహ రిసెప్షన్‌కు హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కమ్మవారిపల్లి గ్రామం లో టిడిపి నాయకుడు చల్లా జయరాం నాయుడు, పుష్పావతి ల కుమా రుడు చక్రధర్ పెళ్లి రిసెప్షన్ కు ఎంఎల్ఏ పల్లె సింధూర రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వివాహ కార్యక్రమం వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ఆప్యాయంగా పలక రించారు. అక్కడున్న గ్రామస్తులను ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## రెండో రోజు కొనసాగిన అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణ

కదిరి టౌన్, మేజర్ న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా అంగన్వాడి కార్యకర్తలకు జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. బుధవారం కదిరి రూరల్ మండలం లోని అంగన్వాడీ కార్యకర్తలకు ఎంఈఓ లు చెన్నకృష్ణ ఓబుళ రెడ్డి శిక్షణ ఇచ్చారు. అందరూ ఉన్నారు. అంగన్వాడిలో విద్యార్థులకు అమలుపరచి పునాది అభ్యసన మెరుగుపరచాలని సూచించారు. జ్ఞాన జ్యోతి కార్యక్రమం ఉద్దేశాన్ని వివరిం చారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూప ర్వైజర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్‌గా డాక్టర్ మస్తాన్ బాబు



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని చీకటిమానిపల్లి గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ మస్తాన్ బాబు కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ గా ఎన్నికైనట్లు విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ మస్తాన్ బాబు మాట్లాడుతూ జిల్లా సమావేశాలలో నా మీద నమ్మకం ఉంచి మండల కన్వీనర్ గా ఎన్నిక సహకారం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కాంగ్రెస్ పార్టీ శ్రీసత్యసాయి జిల్లా ప్రెసిడెంట్ ఇదయతుల్లాకు, నాతోటి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కార్యక్రమాలకు నా శక్తివం చన లేకుండా నిర్వహించి పార్టీ అభివృద్ధికి తులసి చేస్తానన్నారు.

## ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా జె. ప్రకాష్ ఎంపిక



హిందూపురం మేజర్ న్యూస్: హిందూపురం సీనియర్ జర్నలిస్ట్ వార్త స్టాఫ్ రిపోర్టర్ జె. ప్రకాష్ ని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యా రు. ఎన్నికల ప్రక్రియ అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర ఎన్నికల అధికారి డి. సోమసుందర్ ప్రకటిం చారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులు, విశ్లేషకులు ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ నాపై నమ్మకం ఉంచి ఇలాంటి గురుతర బాధ్యతలను అప్పగించినందుకు రాష్ట్ర కమిటీ నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు.



## డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలి : ఏఐవైఎఫ్

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టరేట్లో ఏవో కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం సందర్భంగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని తొలి సంతకం చేశారన్నారు. నేటికీ దాదాపు ఏడు నెలలకు కావాల్సిన నోటిఫికేషన్ వేలువడ లేదన్నారు. నోటిఫికేషన్ లేక లక్షలాది మంది నిరుద్యోగులు కోచింగ్ సెంటర్లలో లక్షలాది రూపాయలు వేచించి కోచింగ్ తీసుకుంటున్న నిరుద్యోగులు తీవ్ర నిరాశకు గురై నోటిఫికేషన్ ఎప్పుడు వస్తుందో తెలియక అసలు వస్తుందో రాదు అని అయోమయ పరిస్థితిలో పలువురు అభ్యర్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న సందర్భాలు ఉన్నాయన్నారు. అనంతపురం, కర్నూలు, కడప, నెల్లూరు, ప్రకాశం,అల్లూరు సీతారామరాజు జిల్లాలకు పోస్టులు ఎంపిక విషయంలో అన్యాయం జరిగిందని తక్కువ పోస్టుల మంజూరు చేశారని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారన్నారు. 16,347వేల పోస్టులు కాకుండా 25వేలతో మెగా డీఎస్సీ నిర్వహించేలా చూడాలని నిరుద్యోగ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. అనంతరం త్వరితగతిన డీఎస్సీ నోటిఫికేషన్ అన్ని వివరాలతో వెలువడేలా చూడాలని తక్షణమే మెగా డీఎస్సీ ద్వారా పోస్టులను భర్తీ చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్లే లా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు కోట్రెష్, ఉప ప్రధాన కార్యదర్శులు దేవేంద్ర, ధనుంజయ్, రాష్ట్ర సమితి సభ్యులు మురళి, ఏఐవైఎఫ్ అనంతపురం నగర కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలి : సిపిఐ



నంబుల పూలకుంట, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నిరుపేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని సిపిఐ నాయకులు తెలిపారు.ఎన్ పి కుంట మండలం లోని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో బుధవారం వంక మద్ది క్రాస్ వద్ద సీపీఐ కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కదిరప్ప,డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి అంజన్ బాబు,సీపీఐ మండల కార్యదర్శి రమణ, సీపీఐ నాయకులు హాజరయ్యారు. ఎన్ పి కుంట మండలం లోని ఇల్లు లేని నిరుపేదలు నివేశ స్థలాల అప్లికేషన్లను స్వీకరించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిం చి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కదిరప్ప మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇవ్వాలని, వీటిని మంజూరు చేసి గృహ నిర్మాణం కోసం అయిదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సత్యసాయి జిల్లా లో కలెక్టర్ కార్యాలయం వద్ద మార్చి 3న జరిగే ధర్నాను జయప్రదం చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు శేషం మహేంద్ర, జిల్లా నాయకులు రమణ,మహిళా సంఘం ఆది లక్ష్మమ్మ, రైతు సంఘం నాయకులు సూర్య నారాయణ రెడ్డి, సీపీఐ నాయకులు ఈశ్వరయ్య, శ్రీరాములు నాయుడు,గంగులప్ప, ప్రకృదిన్,రమణమ్మ,శివమ్మ, బేబీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతి రైల్వే ఆటో యూనియన్ ఏర్పాటు



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : సిఐటియు నాయకులు ఆధ్వర్యంలో బుధవారం శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి రైల్వేస్టేషన్లో సీఐటీయు ఆధ్వర్యంలో ఆర్ వి జె ప్రశాంతి రైల్వేస్టేషన్ ఆటో యూనియన్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులుగా పైపల్లి గంగాధర్,అధ్యక్షులుగా. సాకే మాధవ, ఉపాధ్యక్షులుగా సుధాకర్, మందల అన్వేష్, కార్యదర్శిలుగా కే. సురేష్, నాగరాజు, కోశాధికారి,లక్ష్మిపతి, ఈ కార్యక్రమం లో ఆటో కార్మికులు 50.మంది చేరారు, మాతంగి సాయి, పవన్, సాయి, నరసింహులు, శ్రీరాములు, ఓబుళపతి, తదితరులు కార్మికులు పాలుగోన్నారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఆటో కార్మికులు సమస్యలను పరిష్కరించేందుకు యూనియన్ నాయకులు సంసిద్ధంగా ఉండాలని, ప్రభుత్వ , రవాణా శాఖ, నిబంధన కట్టుబడి ఆటో కార్మికులు వ్యవహరించాలని, వారు తెలిపారు.

# వికసిత్ భారత్, స్వర్ణాంధ్రే ధ్యేయం..

## - 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్



పుట్టపర్తి మేజర్ న్యూస్: వికసిత భారత్, స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో భాగంగా జిల్లాలో 20 సూత్రాల కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ టీఎస్ చేతన్, ఎమ్మెల్యే సింధూర లతో కలిసి జిల్లాలో 20 సూత్రాల కార్యక్రమం అమలుపై వివిధ శాఖల అధికారులతో లంకా దినకర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లంకా దినకర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంతో నిర్వహించే కార్యాచరణ ద్వారానే శ్రీ సత్య సాయి జిల్లా పరిధిలో ఇప్పుడున్న సవాళ్లను అధిగమించి "వికసిత సత్యసాయి జిల్లాగా" రూపుదిద్దే లక్ష్యంతో సమీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. శ్రీ సత్య సాయి జిల్లాలో మూడు దీర్ఘకాలిక నీటి వనరులు(చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, గొల్లపల్లి రిజర్వాయర్, పివిఆర్) ద్వారా జిల్లాలోని అన్ని మండలాలకు కుళాయిల ద్వారా సురక్షిత తాగునీరు ఇచ్చే లక్ష్యంతో సవరించిన డిపిఆర్తో జలజీవన్ మిషన్ అమలు చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది వనరుల సద్వినియోగం అయ్యే విధంగా స్పష్టమైన ప్రణాళిక తయారు చేయాలని ఆయన అధికారులకు గ్రామీణ సడక్ యోజన కింద గ్రామాలలో అర్హదారుల నిర్మాణ పనులు వేగంగా జరిగేలా చూడాలని అధికారులను జిల్లాలో ఇప్పటివరకు అనుసంధానం కానీ గ్రామీణ రహదారులకు సంబంధించి 2024- 25 ఏడాదికి సంబంధించి 395.15 కిలోమీటర్ల పనులకు సంబంధించి 245.64 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనల పురోగతిపై సమీక్ష జిల్లాలోని స్వయం సహాయక సంఘాల మహిళలను లక్ష అధికారులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో 98, 715 మందిని గుర్తించడం జరిగిందని, ఆరు పైలెట్ ప్రాజెక్టులో కింద గ్రూపులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, చిన్న సన్న కారు రైతులకు రద్దు చేకూర్చే విధంగా డ్రోన్ల వినియోగానికి అవకాశాలు కల్పించడం కేంద్ర ప్రభుత్వం డ్రోన్ లపై సబ్సిడీ ఇస్తుందన్నారు. పీఎం సూర్య ఘర్ పథకం అమలులో వేగం పెంచాలని, ఈ పథకం కింద కనిష్టంగా 30,000, గరిష్టంగా 78,000 ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని, స్వయం సహాయక గ్రూపులతో అనుసంధానమై నిర్దేశించిన లక్ష్యాలను అందుకోవాలని అధికారులను రాయలసీమ టూరిజం సర్క్యూట్ కింద లేపాక్షి, పెనుకొండ లను పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి 39 కోట్లు స్వదేశీ దర్శన్ 2.0 కింద కేంద్ర ప్రభుత్వం సహాయం చేస్తుందని, మడకశిర వద్ద పర్యాటక మౌలిక సదుపాయాల కోసం 4.5 కోట్లు, వెంకటాపురం దుర్గాదేవి దేవాలయం, దేవరయ్య స్వామి దేవాలయం అభివృద్ధి కోసం రెండు కోట్లు, ముత్యాలమ్మ దేవాలయం అభివృద్ధి కోసం కోటి చొప్పున కేటాయింపులు అంతకుమునుపు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రాయోజిత పథకాలు, వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలలో జిల్లలో జరిగిన పురోగతిపై సమీక్షించారు. వికసిత భారత్, స్వర్ణాంధ్ర ప్రదేశ్ ఏ2047 లక్ష్య సాధనలో చేపడుతున్న కార్యక్రమాల అమలు తీరుపై,స్వర్ణాంధ్ర సాధనలో భాగంగా జిల్లాలో ప్రధానంగా చేపడుతున్న 10 అంశాలైన సమీక్షించడం జరిగింది. ఉపాధి హామీ, జల్ జీవన్ మిషన్, అమృత్ పథకం, పీఎం ఆవాస్ యోజన, టిడ్కో గృహాలు, పీఎం సూర్య ఘర్ పథకం, పీఎం కుసుమ్ వ్యవసాయానికి విద్యుత్ అందించే పథకం, అలాగే కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న యూరియా సబ్సిడీ అలాగే జాతీయ ఆహార భద్రత పథకం, యోజన తదితర అంశాలపై సమీక్షించారు. జిల్లాలో వ్యవసాయ అనుబంధ రంగాలైన ఉద్యాన పంటల సాగుకు జిల్లాలో అపారమైన వనరులు ఉన్నాయని,వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధి హామీ పనుల్లో భాగంగా గత ఐదేళ్లలో చేపట్టిన పనులకు గాను సిమెంట్ కొనుగోలుపై పక్కాగా సోషల్ ఆడిట్ నిర్వహించాలన్నారు.ప్రతి కుటుంబానికి జిల్లాలో 3 దీర్ఘకాలిక నీటి వనరులు ( చిత్రావతి బ్యాలన్సింగ్ రిజర్వాయర్, గొల్లపల్లి రిజర్వాయర్ మరియు పీబీఆర్ డ్యామ్ ) ద్వార 32 మండలాలకు కుళాయి ద్వార సురక్షిత త్రాగు నీరు ఇచ్చే లక్ష్యంతో సవరించిన డీపీఆర్ తో జల్ జీవన్ మిషన్ అమలు చేయడానికి నిర్ణయం తీసుకున్నారన్నారు.

జిల్లాలో స్వయం సేవ గ్రూపులలోని మహిళలను లక్షాధికారులుగా తీర్చిదిద్దాలనే " లాక్ పతి దీదీ" లుగా 98,715 గుర్తించగా, నిర్దేశించిన లక్ష్యంని వేగంగా అందుకోవాలని ఆదేశించడం జరిగింది. మొత్తం 6 డ్రోన్ల తో పైలట్ ప్రాజెక్ట్ క్రింద జిల్లాలో స్వయం సహాయక గ్రూపులకు శిక్షణ ఇవ్వడం ద్వారా చిన్న, సన్నకారుల రైతులకు లబ్ధి చేకూర్చే విధంగా డ్రోన్ల వినియోగానికి అవకాశం కల్పించడం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం డ్రోన్ల పైన సబ్సిడీ ఇస్తుందన్నారు. రాయలసీమ టూరిజం సర్క్యూట్ క్రింద " లేపాక్షి - పెనుకొండ " ను పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి 39 కోట్లు స్వదేశీ దర్శన్ 2.0 క్రింద కేంద్ర ప్రభుత్వం సహాయం చేస్తుంది. మడకశిర వద్ద పర్యాటక మౌలికసదుపాయల కోసం 4.5 కోట్లు వెంకటాపురం దుర్గా దేవి దేవాలయం, దేవరయ్య స్వామి దేవాలయం అభివృద్ధి కోసం 2 కోట్లు, ముత్యాలమ్మ దేవాలయం అభివృద్ధి కోసం 1 కోటి చొప్పున కేటాయింపులు జరిగాయి. సమీక్షలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర మాట్లాడుతూ చిత్రావతి నది సుంద్రీకరణ పనులు చేపట్టాలని, ఈ నవంబర్ లో శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని. ఈ ఉత్సవాలను రాష్ట్రస్థాయిలో రాష్ట్ర పండగగా గుర్తించాలని, పుట్టపర్తి పట్టణంలో సిమెంటు రహదారుల నిర్మాణం జరగాలన్నారు.రాయలసీమ టూరిజం సర్క్యూట్ అభివృద్ధి చేయడానికి నిధుల వరకు కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని కోరారు.

### మాజీ సీఎం వైఎస్ జగన్‌కు జెడ్ ప్లస్ భద్రత ఉన్నా..

# మిర్చి మార్కెట్ యార్డులో కనిపించని పోలీస్..

## - మాజీ మంత్రి సాకే శైలజనాథ్

గార్లదిన్నె మేజర్ న్యూస్ : అమరావతిలో మీడియాతో మాట్లాడుతున్న కూటమి ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన... మాజీమంత్రి సాకే శైలజనాథ్.. వైసీపీ అధినేత జగన్ గుంటూరు మిర్చియార్డులో రైతులను పరామర్శించారు. అయితే ఈ పర్యటనకు కూటమి సర్కార్ భద్రత కల్పించలేదని మాజీ మంత్రి సాకే శైలజనాథ్ విమర్శించారు. వైసీపీ కార్యకర్తలు, రైతుల మధ్యే జగన్ పర్యటించారు. ఎల్లకాలం మీ ప్రభుత్వం ఉండదని, మీరు విపక్షంలో ఉన్నప్పుడు ఇలాగే భద్రత తొలగిస్తే ఎలా ఉంటుందని చంద్రబాబును సాకే శైలజనాథ్ సూటిగా ప్రశ్నించారు. ప్రతిపక్ష నేతకు భద్రత కూడా ఇవ్వరా అని మాజీ మంత్రివర్యులు సాకే శైలజనాథ్ మీడియా ముందు విస్మయం వ్యక్తం చేశారు. మిర్చి రైతుల ఇబ్బందులు సీఎం చంద్రబాబుకు పట్టడం లేదని, క్వింటాకు ప్రస్తుతం కనీసం రూ. 10-3 ( నుంచి 12 వేలు కూడా రావడం లేదని సాకే శైలజనాథ్ చెప్పారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో 21 వేల రూపాయల నుంచి 27 వేల వరకు మిర్చికి ధర ఉండేదని తెలిపారు.మిర్చి రైతుల అవస్థలు చంద్రబాబుకు కనిపించడం లేదని మాజీ మంత్రివర్యులు డాక్టర్ సాకే శైలజనాథ్ విమర్శించారు. పంటను అమ్ముకోలేని దుస్థితిలో రైతులు ఉన్నారని,




20 క్వింటాళ్లు దిగుబడి రావాల్సి ఉన్నా 10 నుంచి 15 క్వింటాళ్లు కూడా రాలేదని చెప్పారు. రైతులను చంద్రబాబు దళారీలకు అమ్మేశారని జగన్ తీవ్ర విమర్శ చేశారు. సీఎం చంద్రబాబు ఇప్పటికైనా కళ్లు తెరవాలని, రైతుల కష్టాలు తెలుసుకోవాలని జగన్ హిత బోధ చేశారు. రైతుల కష్టాలను పట్టించుకోకపోతే రైతుల తరపున ఉద్యమిస్తామని వైసీపీ అధినేత జగన్ కూటమి సర్కారు కు మాజీమంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ హెచ్చరించారు.

# చెరువు మట్టి దర్జాగా దోపిడీ!!

**గోరంట్ల, మేజర్ న్యూస్ :**

ఇదిలా ఉండగా.. వెంకటరమణపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీకి చెందిన రెండు వర్గాలు ఉన్నాయి. వీరిలో ఒక వర్గంతో పాటు పలువురు రైతులు ఇటీవల చెరువు వద్దకు చేరుకుని మట్టి ఇక్కడి నుంచి తరలించడానికి వీలు లేదంటూ అడ్డంగించారు. అయితే సదరు మట్టి తరలిస్తున్న వారు చెరువులో నల్లమట్టి తరలించడానికి తమకు అనుమతి ఉందంటూ సదరు డివిజన్ స్థాయి ఇరిగేషన్ అధికారి ఇచ్చిన అనుమతి పత్రం చూపించారు. ఇది నిజమేనని భావించిన నాయకులు, రైతులు మిన్నకుండిపోయారు. ఈ విషయంముఖ్యనేత పిఎ దృషికి పోగా దీంతో మరింత రెచ్చిపోయి యదేచ్చగా పట్టపగలు మట్టిని తరలించేస్తున్నారు. రెండవ దఫా సైతం రైతులు, నాయకులు అక్కడికెళ్లి మట్టి తరలించరాదంటూ అడ్డగించిన నేపథ్యంలో తమకు తహాశీల్దార్ సైతం అనుమతి ఇచ్చారని, ఇక ఇరిగేషన్ శాఖ అనుమతి ఎలాగూ ఉందంటు రైతులకు చొప్పడం జరిగింది.

అనుమతి పత్రాలు నిబంధనలు మేరకు ఇవ్వలేదని నకిలీవని బుధవారం వెలుగు చూసింది. వవ్యపాయ పొలం కోసం చెరువులోని నల్లమట్టి కావాల్సి ఉంటుందని భీమవరంకు చెందిన మహిళ పేరిట స్థానిక తహశీల్దారు దరఖాస్తు చేసుకున్నారు. దీన్ని తహశీల్దార్ ఇరిగేషన్ సహాయక కార్యనిర్వాహకఇంజనీరు సిఫారసు చేస్తూ లేఖ రాశారు. దీనిపైనే ఇరిగేషన్ డిఇఇ చేతి రాతతో అనుమతులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. మేజర్ ఇరిగేషన్ చెరువులో నుంచి మట్టి తరలించడానికి ఇరిగేషన్ శాఖకు చెందిన డివిజనల్ అధికారికి ఎలాంటి అధికారం లేదు. ఇరిగేషన్ శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్(ఇ.ఇ), సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్.ఇ)లు మట్టి తరలించడానికి అనుమతులు ఇవ్వాల్సి ఉంటుంది. అయితే డివిజన్

**నిబంధనల ప్రకారం ఇటువంటి అనుమతి లేకున్నా ఓ ఇరేగేషన్ అధికారి సహకారంతో ప్రభుత్వ అనుమతి ఉన్నట్లు పత్రాలు సృష్టించి చెరువు మట్టి అక్రమంగా తరలిస్తున్నారు. ఎక్కడి నుంచో వచ్చి ఈ ప్రాంతంలో భూములు కొనుగోలు చేసిన వారు పులేరు (మేజర్ ఇరిగేషన్) చెరువులో నుంచి జెసిబిల సహాయంతో రోజుకు వందలాది ట్రాక్టర్ల నల్ల(బంగారం)మట్టి తరలించేస్తున్నారు. ఇంతటి ధైర్యం ఎలా వచ్చిందబ్బా అంటూ ఎవరికైనా అనుమానం రాకమానదు. నల్లమట్టి తరలించే వారితో ఇరిగేషన్ శాఖకు చెందిన ఓ డివిజన్ స్థాయిఅధికారి నల్లమట్టి తరలించే వారితో కుమ్మక్కైనట్లు ఆరోపణలు వినబడుతున్నాయి. అక్రమ సంపాదనే దెయంగా చెరువులో నుంచి సారవంతమైన నల్ల బంకమట్టి తరలించడానికి తన పరిధిలోని అనుమతులను ఈయనే ఈ నెల 17 నుండి 21 వరకు మట్టిని ఏకంగా లిఖిత పూర్వకంగా అనుమతిస్తూ ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది.దీన్ని అడ్డం పెటుకుని 3 రోజులుగా చెరువులో నుంచి మట్టి తరలిస్తున్నారు. పులేరు, బయన్నపల్లి, మరెడ్డిపలి, శెట్టిచిన్నంపల్లి, నల్లన్నపలి, వెంకటరమణపల్లి గ్రామాల పరిధిలోని రైతులకు చెందిన భూములు ఈ చెరువు కింద తరి భూములు ఉన్నాయి.**

ఇంజనీర్ మాత్రం అన్నీ తానే అంటూ తహశీల్దార్ సిఫారసు చేసిన లేఖ పైనే మట్టి తోలుకోవడానికి అనుమతిస్తూ అదే పత్రాలు వారికి అందించారు. దీన్ని బట్టి పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

ఏదేని మైనర్ ఇరిగేషన్ చెరువులో నల్లమట్టి, ఎర్రమట్టి తరలించాలంటే, తొలుత ఇరిగేషన్ శాఖకు దరఖాస్తు చేసుకోవాలి. ఆ శాఖ ఏ మేరకు మట్టి అవసరమో అన్న విషయం విచారించి ఒక చదరపు కూబిక్ మీటర్కు ధర నిర్ణయిస్తూ ఎన్ని చదరపు క్యూబిక్ మీటర్ల మట్టి అవసరమో దరఖాస్తుదారున్ని అడుగుతారు. ఆ మేరకు ప్రభుత్వానికి చలానా రూపంలో చిల్లించిన రుసుం ప్రతిని దరఖాస్తుకు జత చేయాలి. ఈ దరఖాస్తును డిఇఇ ఉన్నతాధికారి ఇఇకు పంపించాలి. ఇఇ పరిశీలించి ఎస్.ఇ సూచన మేరకు అనుమతులు మంజూరు చేస్తారు. ఇన్ని క్యూబిక్ మీటర్ల మట్టి ట్రాక్టర్లలో అయితే ఇన్ని



రోజులు, జెసిబి టిప్పర్ల ద్వారా అయితే ఇన్ని రోజులు అంటూ నిర్ణయించి గడువు విధిస్తూ తేదిలను అనుమతుల్లో పొందుపరుస్తారు. ఇరిగేషన్ ఉన్నతాధికారులు ఇచ్చిన తేదిల గడువు మేరకే మట్టిని తోలుకోవాల్సి ఉంటుందని నిబంధన విధిస్తారు. ఈ ప్రతిని సాగునీటి సంఘాలకు, రైతులకు జత చేస్తారు. ఒకవేళ ఏదేని కారణంతో ఆ తేదిల్లో చెరువులో నుంచి మట్టిని తోలుకోలేని పరిస్థితులు నెలకొంటే జారీ చేసిన అనుమతులు రద్దవుతాయి. అదే పాత అనుమతులతో ఇతర తేదిల్లో చెరువు నుంచి మట్టిని తరలించడానికి వీలు లేదు. మళ్లీ కొత్తగా అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. అనుమతులు జారీలో ఈ స్థాయి తతంగం ఉన్న నేపథ్యంలో డివిజన్ స్థాయి అధికారి మాత్రంతహాశీల్దార్ లేఖ పైనే గ్రీన్ ఇంక్ పెన్తో తేదిలను రాసి అనుమతులు ఇచ్చేశారు.

## ఎవరికీ ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు - ఇరిగేషన్ ఎస్.ఇ :

పులేరు చెరువులో మట్టి తోలుకోవడానికి ఇరిగేషన్ డిఇఇ లక్ష్మినారాయణ ఇచ్చిన అనుమతులపై ఆ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ విశ్వనాథరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాధాకృష్ణలను చరవాణి ద్వారా వివరణ కోరగా చెరువులో నుంచి మట్టి తరలించే అనుమతులు డిఇఇ ఇవ్వడానికి అర్హత లేదని తేల్చి చెప్పారు. అసలు చెరువుల్లో నుంచి బంకమట్టి తోలుకునేందుకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఉత్తర్వు(జి.ఓ)లు లేవని స్పష్టీకరించారు. డిఇఇ ఇచ్చిన అనుమతులు ఎలాంటి అధికార ఉత్తర్వులు కాదని వెల్లడించారు. మట్టి తరలించే వారిపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఐతే మట్టి రావాణా పై ఎప్పుడు ఆరోపణ లు వచ్చిన సదరు అధికార వివరణ కోరిన ఉన్నత అధికారులకు మంత్రి పేరు వాడు కుంటున్నట్లుగా చో ఆరోపణలు ఆశాఖ లోని వినిపిస్తున్నట్లు ఆరోపణలు వున్నాయి. ప్రభుత్వం ఆదాయనిక గండి కొడుతూ తమ అదాయానికి పాటు పాడుతున్న అధికారులు పై చర్యలు తీకోవాలని రైతులు కోరుచున్నారు.

## మట్టి రవాణాకు ఎవరికీ అనుమతి ఇవ్వలేదు : యస్ఈ ఈఈ





## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

హిందూపురం మేజర్ న్యూస్:- భరతమాత ముద్దుబిడ్డ చత్రపతి శివాజీ మహారాజు జయంతి ఉత్సవాలు బుధవారం చత్రపతి శివాజీ సేవా ట్రస్ట్ అధ్యక్షులు కేవీ చలపతి ఆధ్వర్యంలో ఘనంగా వారి స్వగృహం నందు జరిగాయి. ఈ సందర్భంగా చలపతి మాట్లాడుతూ సనాతన ధర్మం కోసం అహర్నిశలు పోరాడి ముష్కరులను దక్షిణా పతం వెట్కపు కన్నెత్తి చూడడానికి కూడా భయపడేలా చేశారు. అటువంటి మహనీయుడిని నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో యోగశంకర్ , దేవంగం శంకరప్ప, రిటైర్డ్ ఎమ్మార్వో శివన్న, ఆర్టీసీ పిఆర్ఓ జగదీష్ , సికల్చరల్ నందకుమార్ , హెల్త్ డిపార్ట్మెంట్ ముని రంగన్న , వెంకటేశులు, విశ్వహిందూ పరిషత్ నగర అధ్యక్షులు మాధవ్ , శ్రీరామ్ చిట్స్ రామకృష్ణ , మడకశిర శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ జయంతి వేడుకలు..

## - పెద్దాసుపత్రి వద్ద పేదలకు, ఆశ్రమంలో విద్యార్థులకు అన్నదానం

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ 'పుట్టినిల్లు' ఆశ్రమం ఆధ్వర్యంలో అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు, అలాగే అంబేద్కర్ భవన్ వెనకవైపు ఉన్న గురు సదన్ ఆశ్రమం లో విద్యార్థులకు ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి అన్నదానం చేశారు. బుధవారం శ్రీ శ్రీ చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా అలాగే ట్రస్ట్ సభ్యులు సహకారంతో కవీన్ ఆదిత్య చేతుల మీదగా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు అన్నదాన కార్యక్రమం చేశామన్నారు. ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి మాట్లాడుతూ.. ఇవాళ ఆసుపత్రి వద్ద పేదలకు, విద్యార్థులకు మొత్తం 150 మందికి అన్నదానం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లల ఆకలి తీర్చటానికి ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు ప్రతి ఒక్కరు చేయాలని కోరుకున్నారు. ఈ



కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సుబ్రహ్మణ్యం, నబిరసూల్, ఓబుళపతి, కిష్టప్ప, చంద్రశేఖర్, లక్ష్మీనారాయణ, మణిదీప్, పాల్గొన్నారు.